# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,140 | పేజీలు -12 | బుధవారం - 18 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలి“



ప్రధాని మోదీ ఎన్నికల సంఘాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నారు

ఈవీఎంలు మార్చేశారని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా... ఇప్పుడు మద్దత్విండి!: షర్మిల

ఎన్నికల్లో ఈవీఎంలు మార్చేశారంటూ వైసీపీ నేతలు ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు

2లో

## నేటి నుంచి జూన్ నెల శ్రీవారి దర్శన టికెట్ల కోటా విడుదల.. పూర్తి షెడ్యూల్ విడుదల




శ్రీవారి దర్శనానికి ప్లాన్ చేసుకునే భక్తులు ఈ తేదీలను గమనించి, ముందుగానే టికెట్లు బుక్ చేసుకోవాలి

మార్చి 18: సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన

2లో

## దత్తత తల్లులకు సుప్రీంకోర్టు ఊరట... పితృత్వ సెలవులపైనా కీలక ఆదేశాలు



పితృత్వ సెలవులను ఒక సామాజిక భద్రతా ప్రయోజనంగా గుర్తిస్తూ ప్రత్యేక చట్టం తీసుకురావాలి

దేశవ్యాప్తంగా ఉద్యోగుల హక్కులపై జరుగుతున్న చర్చలో ఒక ముఖ్యమైన పరిణామం

2లో

## మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు: మంత్రి సీతక్క

తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ



మహిళల పట్ల కేటీఆర్‌కు చిన్నచూపు ఉందని, బయటి మహిళలైనా లేదా సొంత కుటుంబ సభ్యులైనా సరే

అసలు పదేళ్ల పాటు మంత్రిగా ఉండి మహిళల కోసం ఆయన ఏం చేశారో చెప్పాలి

హైదరాబాద్: తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి మిగతా..2లో

# 20న అసెంబ్లీ ఉభయ సభల్లో బడ్జెట్

## మూడు పండుగలు, రెండు ఆదివారాల్లో సభకు సెలవులు?

- ఈ నెల 19న ఉగాది పర్వదినం నేపథ్యంలో విరామం
- రంజాన్ పండుగ నేపథ్యంలో 21, 22 తేదీల్లో సభకు విరామం
- 30 వరకు అసెంబ్లీ సమావేశాలు
- నేడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ
- 23 నుంచి 30వ తేదీ వరకు పద్దులపై చర్చ



హైదరాబాద్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ నెల 20న బడ్జెట్‌ను ప్రవేశ పెట్టి ఆయా ప్రాతిపాదనలపై చర్చిస్తారు. అలాగే ఈ నెల 30న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చించి ఆమోదించాలని సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన తర్వాత సభ వాయిదా పడింది.

షెడ్యూల్ ఇలా..

బుధవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చిస్తారు. ఈ నెల 19న ఉగాది పర్వదినం నేపథ్యంలో విరామం ప్రకటించి 20న రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. రంజాన్ పండుగ నేపథ్యంలో 21, 22 తేదీల్లో సభకు విరామం ప్రకటించి 23 నుంచి బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చిస్తారు. 26న శ్రీరామనవమి పండుగ సందర్భంగా సభకు విరామం ఉంటుంది. 27 నుంచి 30వ తేదీ వరకు సమావేశాలు కొనసాగించి బడ్జెట్ పద్దులతో పాటు ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చించి ఆమోదిస్తారు. మిగతా..2లో

## ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక



- అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఏఐ జనరేటెడ్ వీడియోల ద్వారా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు
- నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు
- యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం

2లో

# రూ.45 కోట్లు ప్రభుత్వం విడుదల

అమరావతిలో కొత్తగా హజ్ హౌస్ నిర్మాణం చేపడతాం

ఇఫ్తార్ విందులో ఇచ్చిన హామీని గంటల వ్యవధిలోనే నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 10,000 మంది ఇమామ్‌లు, మౌజన్‌ల ఖాతాల్లోకి గత ఆరు నెలల బకాయిలను నేరుగా జమ

రాష్ట్రంలోని 5,000 మసీదులలో సేవలందిస్తున్న వారికి ఈ బకాయిలను ఒకేసారి క్లియర్





అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇమామ్‌లు, మౌజన్‌లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందులో ప్రకటించిన విధంగా వారి మిగతా..2లో

## రేవంత్ తొలి సంతకం ఫైలు ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా?

అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా ఒక్క గ్యారంటీకి కూడా ఆ దిశగా అడుగులు పడలేదు

'ఆరు గ్యారంటీలు', వాటి చట్టబద్ధతపై ఆయన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ఆ 'తొలి సంతకం' ఫైలు ఇప్పుడు ఎక్కడ ఉందో ఎవరికీ తెలియడం లేదు

ఆ మాయమైన ఫైలును వెతికి పట్టుకోవడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక విచారణ బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలి



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంధించిన విమర్శనాస్త్రాలు సభలో సెగలు పుట్టించాయి. ముఖ్యంగా 'ఆరు గ్యారంటీలు', వాటి చట్టబద్ధతపై ఆయన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు మిగతా..2లో

## ప్రధాని మోదీ దేశానికి నిజమైన సంరక్షకుడు

వరుణ్ గాంధీ ప్రశంసలు

బీజేపీ నేత, పిలిభిత్ ఎంపీ వరుణ్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం

"మీ వ్యక్తిత్వంలో అద్భుతమైన పితృ వాత్సల్యం, రక్షణ భావన ఉన్నాయి మీతో భేటీ అయిన తర్వాత, మీరే ఈ దేశానికి, ప్రజలకు నిజమైన సంరక్షకుడనే నా నమ్మకం మరింత బలపడింది'



ఢిల్లీ: బీజేపీ నేత, పిలిభిత్ ఎంపీ వరుణ్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశానికి, దేశ ప్రజలకు మోదీయే నిజమైన సంరక్షకుడు అని ఆయన అభివర్ణించారు. ఇటీవల తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాని మోదీని కలిసిన వరుణ్, ఈ భేటీ తనకు లభించిన గొప్ప గౌరవంగా పేర్కొన్నారు. మిగతా..2లో



## వాళ్లంతా అడ్డంగా దొరికినా.. బాబు నో యాక్షన్: వైఎస్ జగన్

- "పుట్టా మహేష్‌తో మొదలై... పుట్టా మహేష్‌తో ఆగిపోలేదు..
- డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డాడు
- "ఒక పాలకుడిగా ఆయన వ్యవహరించలేదు. తప్పు చేసిన వారిపట్ల తయన చర్యలు తీసుకోలేదు
- కోనేటి ఆదిమూలం మహిళ మీద దారుణమైన లైంగిక దాడిచేస్తే పంచాయితీ చేశారు

2లో

## తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా: నారా లోకేశ్

కొత్త కాంట్రాక్టర్ అందిస్తున్న భోజనం ఎలా ఉంది



- భోజనంలో ఏమైనా సమస్యలుంటే ముందుగా తల్లిదండ్రులకు చెప్పాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవు
- ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని ఓ పాఠశాలలో ఇటీవల మధ్యాహ్న భోజనంపై వివాదం తలెత్తిన నేపథ్యంలో ఆయన ఆకస్మిక తనిఖీ మిగతా..2లో

# అద్భుతమైన రాష్ట్రాన్ని ఇచ్చినట్లు బాబు బిల్డప్

## గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్

- వైఎస్సార్‌సీపీ జగన్‌ది మాత్రమే కాదు.. వైఎస్సార్‌సీపీ అంతా కలిసి కట్టుగా నిర్మించుకున్నాం
- ప్రజలతో కలిసి ముందుకెళ్తున్నాం
- మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడా ప్రజలు గుర్తించారు



తాడేపల్లి : గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. వైఎస్ జగన్ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మిగతా..2లో

## పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలన్నింటినీ విడుదల చేయాలి

ఫీజు బకాయిలు విడుదల చేయమంటే గాంధీ విగ్రహం కడతామనడం హాస్యాస్పదం......

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 17 .(లోకల్ గైడ్).పెండింగ్లో ఉన్న మెస్ చార్జీలన్నింటినీ విడుదల చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.నల్గొండ జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో జరిగిన సమావేశంలో లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నెలనెలా విడుదల చేయాల్సినటువంటి మెస్ చార్జీలను ఎనిమిది నెలలకు ఒకసారి విడుదల చేయడం చాలా బాధాకరమని బీసీ వసతి గృహ సంక్షేమ అధికారులు అప్పులు చేసి మరీ హాస్టల్లో నడపవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. అలాగే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకుండా మూసీ సుందరీకరణ గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో వేల కోట్లు ఖర్చు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును వదిలిపెట్టి చనిపోయిన గాంధీ విగ్రహం ఎందుకు పెడుతున్నట్లో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టేకోలు దీపేందర్, శివ మహేష్ యాదవ్ అనిల్ విక్రం రాజు సునీల్ కుమార్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## భద్రాచల రామయ్యకు బోగారం చేనేత కళాకారుల పట్టు వస్త్రాలు.

## సహకారం అందిస్తున్న సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 17. (లోకల్ గైడ్).యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన చేనేత కళాకారులు భద్రాది రామయ్య కళ్యాణ మహోత్సవానికి చేనేత పట్టు వస్త్రాలు గ్రామ చేనేత కళాకారుల చేతి నైపుణ్యంతో నేసినా వస్త్రాలు పుణ్యక్షేత్రానికి ఇవ్వడానికి బోగారం గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ తన వంతు సహకారం అందిస్తున్నారు, ఈ సందర్భంగా భద్రాచలం దేవాలయం ఈవో దామోదర్ రావు పట్టు వస్త్రాలు తయారు చేసే చేనేత మగ్గాలను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, చేనేత కళాకారుల సంఘం అధ్యక్షులు రాపోలు గణేష్, ఎలగందుల కరుణాకర్, గుర్రం శ్రీనివాస్, గుర్రం సంతోష్, మిర్యాల సురేందర్, నేరటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్ భోజనంపై నిర్లక్ష్యంపై ఆగ్రహం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామంలోని రాజీవ్ రహదారి సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న ఒంటి పూట బడి విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల



ఆహారంపై ఆరా తీశారు. ఉదయం 7.30 గంటలకు విద్యార్థులు అల్పాహారం లేకుండా పాఠశాలకు వస్తున్నారని, 10.30 గంటలకు అన్నం, కూర, సాంబార్‌తో భోజనం అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు.ఈ సందర్భంగా 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్, రేపు జరగనున్న హిందీ పరీక్ష దృష్ట్యా పాఠాలను అర్థం చేసుకుని రాయాలని, మిగతా పరీక్షల్లో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా కృషి చేయాలని ప్రోత్సహించారు.తదనంతరం 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారు ఉదయం తీసుకున్న ఆహారం, వార్షిక పరీక్షల షెడ్యూల్ గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు సాంబార్‌తో అన్నం తిన్నామని, ఏప్రిల్ 10వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు. లక్ష్యం పెట్టుకుని చదవాలని కలెక్టర్ సూచించారు.అయితే, భోజనంలో అన్నం, సాంబార్ మాత్రమే పెట్టినా, కూర కూడా ఇచ్చామని ప్రిన్సిపాల్ తెలిపినందుకు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజన వ్యవహారంలో అబద్ధాలు చెప్పడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం అసహ్యకరమని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## సారంగాపూర్ గ్యాస్ గోదాంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు ప్రజలు ఆందోళన చెందవద్దు



నిర్మల్ :లోకల్ గైడ్ :జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా, భద్రతా ప్రమాణాల అమలును పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని గ్యాస్ సిలిండర్ గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ సరఫరాలో జరుగుతున్న జాప్యం, గోదాం నిర్వహణలో భద్రతా ప్రమాణాల లోపాలపై ఆమె ఏజెన్సీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వినియోగదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత వినియోగదారులు ఏజెన్సీల వద్దకు రావాల్సిన అవసరం లేదని, నిర్ణీత గడువులోగా సిలిండర్లు గ్రామాలకు డోర్ డెలివరీ చేయాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. సిలిండర్ల సరఫరాలో జాప్యం జరిగితే లేదా వినియోగదారులకు ఇబ్బందులు కలిగితే సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. జిల్లాలో సరిపడా నిల్వలు ఉన్నాయని, యథావిధిగా సరఫరా జరుగుతుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించడం, కృత్రిమ కొరత సృష్టించడం లేదా బ్లాక్‌లో విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం గోదాం లోపల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉన్న ప్రదేశంలో అవసరమైన ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఉండాలని ఆదేశించారు. భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.తక్షణమే తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జిల్లాలోని గ్యాస్ గోదాములను తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలపై సమగ్ర చెక్‌లిస్ట్ రూపొందించాలని ఆదేశించారు. ఫైర్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని నిబంధనలు పాటించని ఏజెన్సీలపై చట్టప్రకారం భారీ జరిమానాలు విధించాలని సూచించారు. గ్యాస్ గోదాముల నిర్వహణ, భద్రతా చర్యల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని హెచ్చరించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసీల్దార్ సంధ్యారాణి, రెవెన్యూ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అల్వాల్ మండల్ ఉమెనన్స్ డే సెలబ్రేషన్స్ - 2026అంతర్జాతీయ వైశ్య సమాఖ్య

ఎస్ ఎల్ ఎన్ గ్రూప్ చైర్మన్ కిరణ్ మై ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు



కుత్బుల్లాపూర్ మార్చి 17 (లోకల్ గైడ్ ప్రతినిధి)అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో అంతర్జాతీయ వైశ్య సమాఖ్య వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ ఎల్ ఎన్ గ్రూప్ చైర్మన్ కిరణ్మయి మేడం పాల్గొన్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ -మహిళలకు ఎక్కడైతే గౌరవం, ప్రాధాన్యత ఉంటుందో అక్కడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.అంతరిక్షంలో భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన సునీత విలియమ్స్ కల్పనా చావ్లా వంటి మహనీయులు




ధైర్యానికి, సాహసానికి ప్రతీకలని పేర్కొంటూ, వారిని ఆదర్శంగా తీసుకుని మహిళలు మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళా మణులకు అవార్డుతోపాటు శాలువతో ఘనంగా సత్కరించి సన్మానించారు పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకోవటం చాలా సంతోషంగా ఉందని దీని వలన మా బాధ్యత ఇంకా పెరిగిందని వారు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు, ఎస్ ఎల్ ఎన్ గ్రూప్ ఆఫ్ మేనేజింగ్ డైరెక్టర్ జాలిగం రాజేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ప్రకృతి వ్యవసాయ కిట్ల పంపిణీ రైతులకు అవగాహన కల్పించిన అధికారులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి17:సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లోని బేగంపేట గ్రామం లో రసాయన ఎరువుల అధిక వినియోగంతో నేల సారం దెబ్బతింటున్న నేపథ్యంలో, రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు. ఈ మేరకు బెజ్జంకి మండలంలో ప్రకృతి వ్యవసాయ కిట్లను రైతులకు పంపిణీ చేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏవో సంతోష్ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్' ద్వారా రైతులకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి సిద్ధమైన పద్ధతులను అవలంబించాలని సూచించారు.ఆవు పేడ, ఆవు మూత్రంతో తయారు చేసే జీవామృతం, బీజామృతం వంటి సేంద్రియ ఎరువులు నేల సారాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. వీటి వినియోగం ద్వారా పంటల దిగుబడి మెరుగుపడటమే కాకుండా, రైతుల పెట్టుబడి వ్యయం కూడా తగ్గుతుందని వివరించారు.అలాగే, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండే పంటలు పూర్తిగా విషరహితంగా ఉండి, ప్రజల ఆరోగ్యానికి మేలు చేస్తాయని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ రసాయన సాగును విడిచిపెట్టి, ప్రకృతి సేద్యం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది సర్పంచులు ఏలా విజయ,ఐ సురేష్,ౖా రమేష్ మాజి సర్పంచ్ౖా వెంకట్ రెడ్డి వార్డ్ మెంబర్ రాజు మహేందర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్యాస్ సిలిండర్ ల కొరత లేదు.. ప్రజలు గ్యాస్ కొరత పుకార్లను నమ్మవద్దు

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



: లోకల్ గైడ్ : జిల్లాలో డొమెస్టిక్, కమర్షియల్ గ్యాస్ సిలిండర్లకు ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. అన్ని గ్యాస్ ఏజెన్సీలలో తగినంత గ్యాస్ అందుబాటులో ఉందని తెలిపారు. గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకున్నవారికి నిర్ణీత సమయంలోపల సిలిండర్లను ప్రజలకు డోర్ డెలివరీ చేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు ఎవరికైనా గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఇబ్బందులు కలిగితే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబరు 91005 77132 ను సంప్రదించవచ్చునని వివరించారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ల ఏజెన్సీ లతో సమావేశం నిర్వహించి, ప్రజలకు సరిపడినన్ని సిలిండర్లను సాఫీగా పంపిణీ చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు గ్యాస్ కొరత అని వస్తున్న అసత్య వార్తలను, పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ. రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. . మార్చి 17. (లోకల్ గైడ్).తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఆర్కేపురంలోని సమావేశ మందిరంలో మంగళవారం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ,ప్రధాన కార్యదర్శి కానాలశ్యాంసుందర్రావు, ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు ,ఉప కోశాధికారి గుడా రాజేశ్వరరావు, సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్, సహాయ కార్యదర్శి మల్యాల వెంకటేశ్వరరావు, ప్రచారకార్యదర్శి గుడా జయరాం, ఈసీ మెంబర్ చకిలం నరసింహారావు ,కస్తూరి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

అంగన్వాడి కేంద్రం కి విద్యుత్ సరఫరా

పరిసరాలు పరిశుభ్రతగా ఉండాలి

మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా




ఖమ్మం/ వైరా :లోకల్ గైడ్ :వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ మీటర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మంగళవారం వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి కి విద్యుత్ శాఖ డీఈ రమేష్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం అభివృద్ధికి కౌన్సిలర్ వరలక్ష్మి కృషి చేస్తున్నారు. ఇటీవల ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా వార్డులో పర్యటించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ దృష్టికి కౌన్సిలర్ వరలక్ష్మి అంగన్వాడి కేంద్ర సమస్యలను వివరించారు. అందులో భాగంగా ఈరోజు అధికారులు అంగన్వాడి కేంద్రానికి కావలసిన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లకు సంబంధించిన వస్తువులను తీసుకురావడం జరిగిందని ఆమె అన్నారు, అంగన్వాడి కేంద్రం పావురంలో శుభ్రత అవసరమని పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని చైర్ పర్సన్ చంద్రకళ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణా, ఉంద్రు శ్యామ్ బాబు ,మాజీ కౌన్సిలర్ గూగులోత్ లక్ష్మీబాయి, పొదిలి హరినాథ్ తేజ వత్ నాగేశ్వరావు, గుగులోత్ విజయ్, తాడి రాజు, పృధ్వి, లైన్ ఇన్స్పెక్టర్ జార్జి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల విధానాలతో వ్యవసాయం సంక్షోభంలోకి

## కూలీలుగా మారుతున్న రైతాంగం

## ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్

రాష్ట్ర మహాసభల గోడ పోస్టర్ ఆవిష్కరణ



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : దేశాన్ని ఏలుతున్న పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ఫలితంగా రైతులు తమ భూములను కోల్పోయి కూలీలుగా మారుతున్నారని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం అశ్వారావుపేటలోని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పాలకులు స్వదేశీ వ్యవసాయ విధానాలను విస్మరించి, సామ్రాజ్యవాద మరియు స్వదేశీ గుత్త పెట్టుబడిదారుల లాభాల కోసమే పనిచేస్తున్నారని విమర్శించారు. దీనివల్లఅంతర్జాతీయ మార్కెట్ పోటీని తట్టుకోలేక రైతాంగం దివాలా తీస్తోందన్నారు. సొంత భూమి లేని వ్యవసాయ కూలీల సంఖ్య కోట్లకు చేరుతోందనీ, హెక్టారు లోపు భూమి ఉన్న రైతులు కూడా ఉపాధి లేక కూలీలుగా మారుతున్నారన్నారు. సంవత్సరంలో కేవలం 60 రోజులు మాత్రమే పని దొరుకుతున్న దుస్థితి నెలకొందన్నారు. వ్యవసాయ ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న కూలీల బతుకులు బాగుపడాలంటే, వారికి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన, బీసీ, ఎస్సీ, మైనారిటీలకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం అణచివేస్తోందని, అడవుల నుండి వారిని వెళ్లగొట్టి కార్పొరేట్లకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగం, రైతాంగ ఆర్థిక సంక్షోభం తీవ్రమవుతున్న నేపథ్యంలో, త్వరలో జరగనున్న ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈనెల 21న అశ్వారావుపేట సత్యసాయి కళ్యాణ మండపంలో జరిగే ఏఐపీకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కావడిగుండ్ల సర్పంచ్ బాడిస లక్ష్మణరావు, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, పీవైఎల్ మండల కార్యదర్శి కుంజా అర్జున్, కంగాల మంగరాజు, కారం వెంకటేష్, గొంది లక్ష్మణరావు, ధర్మల రాంబాబు, కారం సీతారాములు, కారం తులసి, గోకినపల్లి గంగ, సున్నం చంద్రకాంత, వాసం పోతురాజు, కొమరం లక్ష్మి, కంగాల భూలక్ష్మి, మడివి శ్రీను, కంగాల వెంకటేష్, కన్నయ్య, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## రాయసముద్రం చెరువు అభివృద్ధి పనులపై హైడ్రా కమిషనర్ స్పందన

-రెండు రోజులలో పర్యటన, పనులు పునఃప్రారంభానికి హామీ

-భేల్ యాజమాన్యం అడ్డంకులపై ఫిర్యాదు

-వెంటనే చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ



పఠాన్ చెరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ బుద్ధ భవన్‌లో ఉన్న హైడ్రా కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రామచంద్రపురం 268 డివిజన్‌కు చెందిన రాయసముద్రం చెరువు అభివృద్ధి అంశం ప్రాధాన్యం పొందింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూరుగడ్డ పుష్పనగేష్ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాయసముద్రం చెరువు సుందరీకరణ కోసం మంజూరైన రూ.10 కోట్ల పనులు, అలాగే చెరువులోకి మురుగు నీరు రాకుండా మళ్లించేందుకు రూ.2.50 కోట్ల పైప్‌లైన్ పనులు భేల్ యాజమాన్యం అడ్డంకుల వల్ల నిలిచిపోయాయని వివరించారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, రెండు రోజులలో సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలిస్తామని తెలిపారు. హైడ్రా ఏసీపీ, సీఐలతో కలిసి పర్యటించి పనులు త్వరితగతిన పునఃప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రామచంద్రపురం డివిజన్ తరఫున కమిషనర్ స్పందనకు బూరుగడ్డ పుష్పనగేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాయసముద్రం చెరువు అభివృద్ధి పనులు నిలిచిపోవడం స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది. చెరువులోకి మురుగు నీరు చేరడం వల్ల పర్యావరణ సమస్యలు పెరిగే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ తక్షణ స్పందన కీలకంగా మారింది. సంబంధిత విభాగాల సమన్వయం జరిగితే చెరువు అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఉపశమనం కలగనుంది అని అన్నారు..

## కల్లుగీత కార్మికుల పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా చెల్లింపుకై మార్చి 25న ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి

గీత పని వారల సంఘం

రాష్ట్ర ఉపాధ్యక్షులు పబ్బు వీరస్వామి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 17. (లోకల్ గైడ్).కల్లు గీత కార్మికుల పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేసియా చెల్లిపు కై మార్చ్ 25 న ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామనిగీతా పని వారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పబ్బు వీరస్వామి అన్నారు . మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ ఆఫీసులో జరిగిన గీత పని వారాల సంఘం నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గీత వృత్తిని నిర్వీర్యం చేస్తూ గీతా కార్మికుల పొట్టలు కొడుతుందని అన్నారు.2022 సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న ఎక్స్ గేశాన్ని వెంటనే విడుదల చేయాలి అని అన్నారు. వన పెంపకంలో తాటి ఈత ఖర్జూర చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలి. గ్రామాలలో బెల్ట్ షాపులను అరికట్టాలి. ట్యాంక్ బండ్ పై స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఎంపీ ధర్మభిక్షం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు .యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలో గల నీరా ప్రాజెక్టుని పునరుద్ధరణ చేసి ధర్మభిక్షం గారి పేరు పెట్టాలని అన్నారు పెండింగ్ లో ఉన్న గీత కార్మికుల ఐడెంటి కార్డులు లైసెన్సులను ఇబ్బంది పెట్టకుండా సూపర్డెంట్ తొందరగా ఇవ్వాలని అన్నారు .గీతా పనివార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు మాట్లాడుతూ చనిపోయిన గీతా కార్మికుల పింఛను వారి భార్యలకు వితంతు పింఛనుగా మార్చి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు గ్రామాలలో కల్లు దుకాణాలు ఏర్పాటు చేయుటకు వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించాలన్నారు నందనములో నీరా పరిశ్రమలు ఏర్పాటు చేసి స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతకు ఉపాధి కల్పించాలని అన్నారు ఈ సమావేశంలో సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సురిగి చలపతి , పుల్లయ్య బొమ్మరబోయిన లాలు,సహాయ కార్యదర్శులు పల్లె శంకర్, జోగు సురేందర్ మాదగోని మల్లయ్య,కొంకా దేవేందర్ , లెనిన్, గంగాదేవి గ్యాలయ్య మొదలగు వారు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించండి.

బడ్జెట్ సమావేశాల లోనే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి.

యూనియన్ జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 17. (లోకల్ గైడ్)గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర ఇచ్చిన వేతనాల పెంపు హామీని అమలు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారానే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా చలో హైదరాబాద్ వెళ్లిన కార్మికులను అరెస్టులు చేసి ఎక్కడికి ఎక్కడ నిర్బంధించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి చిన్న పాక లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ కు శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళుతున్న కార్మికులను తెల్లవారుజాము నుంచి అరెస్టు చేసి హైదరాబాదులో ధర్నా చేయకుండా ఎక్కడికక్కడ అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్ లో నిర్బందించడానికి ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు. ఇందిరామరాజ్యం ప్రజా పాలన పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయని అందులో కార్మికులకు వేతనాల పెంపు కోసం బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారానే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల మెడ పై ఉరితాడు లాంటి మల్టీపర్పస్ విధానం రద్దు చేస్తామని ఆనాడు పోరాడుతుంటే మద్దతు ఇచ్చారని తమ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన అమలు చేయకపోగా ఉద్యమాలపై నిర్బంధాన్ని ప్రయోగించడం న్యాయం కాదని అన్నారు. అర్హత కలిగిన వారిని చేయాలని కనీస వేతనం 26 వేలు పెంచాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ అయిన యాదాద్రి భువనగిరి, నల్లగొండ, జనగాం జిల్లా నాయకులు పొన్న అంజయ్య, ఇ ఎల్లేష, స్వామి, జ్ఞానేశ్వర్, ఏడుకొండలు, భాస్కర్, రమేష్, కవిత, అండాలు తదితరులు పాల్గొన్నారు.


## వైద్యశాల డాక్టర్ మహాదేవు గారికి, పశువైద్యశాల స్థల కబ్జాను అడ్డుకోండి బిజెపి

మేము అనగా మరికల్ మండల బీజేపీ




నారాయణపేట మార్చి 17: (లోకల్ గైడ్)మరికల్ మండల కేంద్రంలో ఉన్న పశువుల వైద్యశాలకు సంబంధించిన స్థలాన్ని కబ్జాకు గురికాకుండా అడ్డుకోవాలని బిజెపి నాయకులు పశువైద్యాధికారి మహదేవ్ కు బిజెపి నాయ కులు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. సర్వే నంబర్ 18,/ఎ లో సుమారు ఒక్క ఎకరా భూమి ఉందని ఈ భూమి చాలా సంవత్స రాలుగా పశువుల వైద్యశాల ఆధీనంలోనే కొనసాగుతూ వస్తోందన్నారు.గతంలో ఈ స్థలంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యం కోసం బోర్ వేయ డం జరిగిందనీ పేర్కొన్నారు . అలాగే ఈ స్థలం లోతట్టు ప్రాంతంగా ఉండటం వలన దాన్ని సమతలంగా చేయడా నికి చుట్టూ మట్టి వేసి పూడ్చ డం జరిగిందన్నారు. అయి తే ప్రస్తుతం కొంతమంది వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించి ఈ ప్రభుత్వ స్థలా న్ని తమదిగా చూపిస్తూ కబ్జా చేయడానికి ప్రయత్నిస్తు న్నారనీ పేర్కొన్నారు. ఇప్పటి కే ఆ స్థలంలో మొరం వేసి తమ ఆధీనంలోకి తీసుకోవ డానికి ప్రయత్నం చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, పశువు ల వైద్యశాలకు చెందిన ఈ ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా బౌండరీ ఏర్పా టు చేసి రక్షణ కల్పించవ లసిందిగా, వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో మండల బిజెపి అధ్యక్షులు వేణు గోపాల్, నాయకులు రాజేష్ యాదవ్, మోహన్ రెడ్డి, శివ, శివకు మార్, బాలరాజు గౌడ్, వై డి.గుప్త, రమేష్, నరేష్, రవి, మహేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయాలి




నారాయణపేట మార్చి 17: (లోకల్ గైడ్)భగత్ సింగ్ 95 వ వర్ధంతి సభలను జయప్రదం చేద్దాం. భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖదేవుల ఆశయాలను కొనసాగిద్దాం అన్ని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు వెంక టేష్అన్నారు.మంగళవారం నారాయణపేట ప్రభుత్వ గ్రౌండ్ హైస్కూల్ గ్రౌండ్ లో పిడిఎస్ యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈనెల 23 నుండి 30 వరకు భగత్ సింగ్ ,రాజ్ గురు , సుఖదే వుల 95 వ వర్ధంతి సభలను విస్తృతంగా జరుపుదామని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు సురేష్ , నాయ కులు కురుమూర్తి ,నితిన్ రాకేష్ ,అనిల్ ,రాము ,అశోక్ తో పాటు తదితరులు పాల్గొ న్నారు.

## విద్యార్థి వైద్య ఖర్చులకు 18 వేల ఉపాధ్యాయులఆర్థిక సహాయం



నారాయణపేట మార్చి 17: (లోకల్ గైడ్)నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశా లలో 8వ తరగతి చదువుతు న్న అనురాధ అనే విద్యార్థిని గత కొన్ని రోజులుగా అనా రోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతున్నది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని ఉపాధ్యాయ బృందం అప్పంపల్లి లో ఉన్న అమ్మాయి ఇంటికి వెళ్లి అన్ని రకాలుగా ధైర్యం చెప్పి చికి త్స కోసం 18 వేల రూపాయ ల ఆర్థిక సహాయం అందజే శారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు భారతి పాఠశాల ఉపాధ్యా య బృందం ప్రతాప్ భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ రఘురాం రెడ్డి మంగళ శశిరేఖ నిర్మల శ్రీదేవి శిరీష మరియు శ్రీ సాయి కృష్ణ మాణిక్యప్ప వెంకటేష్ నితిన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి



నారాయణపేట మార్చి 17లోకల్ గైడ్ :ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బిజెపి నాయకులు విమర్శించారు.మంగళవారం మాగనూరు మండల కేంద్రం లో తెలంగాణ సేవ్ అనే కార్య క్రమం పేరుతో భారతీ య జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు 6 గ్యారెంటీ లు. 420 హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసంచేస్తూ అధికారం చెలాయిస్తున్న కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తహసీ ల్దార్ కు మెమోరాండం సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్య క్షులు సోమశేఖర్ గౌడ్ మండల బిజెపి అధ్యక్షులు జయనంద్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు అశోక్ గౌడ్ ,తిమ్మప్ప మండల నాయకులు గొల్ల మహేష్ ఆంజనేయులు గౌడ్ శ్రీపాద్ భీమేష్ శ్రీనివాస్ రెడ్డి సుమన్ బండి రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



నారాయణపేట మార్చి 17లోకల్ గైడ్ :రాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య స్పష్టం చేశారు.మంగళవారంజిల్లాఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారా యణపేట జిల్లా కేంద్రంలో యువత, వాహనదారులు రాష్ డ్రైవింగ్ (మితిమీరిన వేగం)తో వాహనాలు నడప డం, ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దం వచ్చేలా మార్పు లు చేసిన సైలెన్సర్లు ఉపయో గించడం వంటి వారీపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య హెచ్చరించారు. జిల్లా కేంద్రం లోని సావర్కర్ చౌరస్తాలో యువతకు, వాహనదారు లకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా ఎస్ఐ మాట్లాడుతూ రాష్ డ్రైవింగ్ వల్ల అనేక ప్రమా దాలు జరుగుతున్నాయని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టం కలిగించవచ్చని అన్నా రు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా యువత వేగ పరిమితులు పాటిస్తూ జాగ్ర త్తగా వాహనాలు నడపాలని కోరారు.అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు అమర్చడం చట్ట విరుద్ధమని, ఇటువంటి వాహనాలను గుర్తించి స్వాధీ నం చేసుకుని జరిమానాలు విధిస్తామని తెలిపారు. అలా గే హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, ట్రిపు ల్ రైడింగ్, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ ఉంచాల ని, వారు రాష్ డ్రైవింగ్ చేయ కుండా జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు.రోడ్డు భద్ర త అందరి బాధ్యత అని, నియమాలు పాటించడం ద్వారా మాత్రమే రోడ్డు ప్రమా దాలను తగ్గించవచ్చని ఎస్ఐ పేర్కొన్నారు.

## సహజ వ్యవసాయం పై రైతులకు అవగాహన



నారాయణపేట మార్చి 17: లోకల్ గైడ్ :మగానూర్ రైతు వేదికలో "రైతు నేస్తం" కార్యక్రమంలో భాగంగా సహజ వ్యవసా యం పై రైతులకు మంగళ వారం ఓరియంటేషన్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సహజ వ్యవసాయ కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సహజ వ్యవసాయం ఎంతో ముఖ్యమని రైతులు ఇదే విధానం అలవర్చుకోవాలని అధికారులు సూచించారు. మండలంలోని కొత్తపల్లి క్లస్టర్లో సహజ వ్యవసాయం కింద ఎంపికైన 125 మంది రైతులకు రైతు కిట్లు అందజేశారు.ఈ కిట్ల ద్వారా రైతులు సహజ వ్యవసాయం పద్ధతులను అవలంబించి, ఖర్చులను తగ్గించుకోవ డంతో పాటు భూసారం మెరుగుపరుచుకోవచ్చని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుద ర్శన్ గౌడ్ , వ్యవసాయ విస్త రణ అధికారులు, మండల నాయకులు ఆనంద్ గౌడ్, జయానంద్ రెడ్డి,శివరాం రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గీతంకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు అవార్డు

-నిస్వార్థ సేవలకు గుర్తింపుగా నారా భువనేశ్వరి చేతుల మీదుగా పురస్కారం




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేసింది. ట్రస్టు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గీతం అందిస్తున్న స్థిరమైన మద్దతు, ఉదార విరాళాలు, నిస్వార్థ నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారం అందజేయబడింది.ఈ సందర్భంగా ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ అవార్డును స్వీకరించారు. ప్రశంసా పత్రంలో గీతం సంస్థ నిరుపేదల జీవితాలలో సానుకూల మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని, సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తోందని ప్రస్తావించారు. గత నాలుగేళ్లుగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో గీతం ప్రాంగణంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సేవా భావం, కరుణ, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తూ, రక్తదానం ప్రాణాలను కాపాడే మహోన్నత సేవగా చాటుతున్నారు. విద్యార్థుల ఉదారత, నిస్వార్థ సహకారాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ అవార్డు అందుకోవడంపై గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఇతర డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని వారు తెలిపారు.

## చందానగర్లో ఘనంగా ఉగాది కవి సమ్మేళనం

-హాస్యభరిత ప్రసంగంతో ఆకట్టుకున్న డాక్టర్ శంకరనారాయణ

-50 మంది కవుల కవితా మాధుర్యంతో శ్రోతలు మంత్రముగ్ధులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా చందానగర్లోని శ్రీ విశాఖ శారదాపీఠ పాలిత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణంలో కవి సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన సత్యసాయి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కళాసింధు డాక్టర్ ఆలపాటి అధ్యక్షత వహించగా, కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ సమన్వయం చేశారు. ముఖ్య అతిథిగా హాస్యబ్రహ్మ, పాత్రికేయులు డాక్టర్ శంకరనారాయణ పాల్గొని తన ప్రసంగంతో సభను హాస్యభరితంగా మార్చారు. పరాభవనామ సంవత్సరంపై భయపడాల్సిన అవసరం లేదని, పేర్లకు అంత ప్రాధాన్యం లేదని చమత్కారంగా పేర్కొన్నారు. అతిథులుగా చిత్రకవితా సామ్రాట్ చింతా రామకృష్ణారావు, సాహితీ విమర్శకులు విఎస్ఆర్ సోమయాజులు, ఆర్కిటెక్ట్ ఎండూరి సురేష్ బాబు పాల్గొని ఉగాది పర్వదినాన పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాల ప్రాముఖ్యతను వివరించారు. కవి సృజనాత్మకత, వసంత ఋతువు నూతనోత్సాహానికి ప్రతీక అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది కవులు తమ కవితలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం అతిథులు, కవులను వేదమంత్రాల నడుమ శాలువలు, పగడీలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆర్కిటెక్ట్ ఎండూరి సురేష్ బాబు సౌజన్యంతో నిర్వహించబడింది. చివరకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో దేవాలయ పాలకమండలి సభ్యులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, విజయలక్ష్మి, వాణి సాంబశివరావు, ఉమా చంద్రశేఖర్, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, జనార్ధన్, జి.వి.రావు, జిల్ మల్లేష్, నందూరి వెంకటేశ్వర రాజు, శివరామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18,000/-ల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

జనవరి, ఫిబ్రవరి రెండు నెలల పారితోషికాలు వెంటనే చెల్లించాలి.కలెక్టరేట్ మహాధర్నా.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 17. (లోకల్ గైడ్)



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18,000/-ల ఫిక్సిడ్ వేతనం, నిర్ణయించాలని, జనవరి, ఫిబ్రవరి రెండు నెలల పారితోషికాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని, వీరంతా మహిళలు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులున్నారని అన్నారు. నేటికి వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం గ్యారెంటీ ఫిక్సిడ్ వేతనం కూడా ఇప్పటివరకు నిర్ణయం చేయలేదు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు 15 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18వేల వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది. ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అయినా నేటికి వేతనాలు పెంచలేదు. 50 లక్షల ఇన్సూరెన్స్, 50వేల మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినా, ఇంకా అమలు చేయటం లేదు. పి.ఆర్.సి. ఎరియర్స్, లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉంటున్నాయి. వీటికి తోడు పారితోషికాలు కూడా ప్రతి నెలా రావటం లేదు. దీంతో ఆశా వర్కర్లు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఇంకా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి.వీటన్నింటినీ పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎన్ హెచ్ ఎం కు నిధులు పెంచి ఆశా వర్కర్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేశ్వరి వెంకటమ్మ లు మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ. 18,000/- ల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించి నిధులు కేటాయించాలని,ఆశాలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1500/-ల పారితోషికాలను వెంటనే అమలు చేయాలని.2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పి.ఆర్.సి. ఎరియర్స్ వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ., సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని,ఎ.ఎన్.ఎం. జి.ఎన్.ఎం. ట్రైనింగ్పూర్తి చేసిన ఆశా వర్కర్లకు ప్రమోషన్ సౌకర్యం వెంటనే నిర్ణయించాలని డిమాండ్ చేశారు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం , పండుగలకు సెలవులు నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలనిగతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎ.ఎన్.సి., పి.ఎన్.సి. తదితర టార్గెట్ లను రద్దు చేస్తూ సర్క్యులర్ జారీ చేయాలని కోరారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని,సంవత్సరానికి 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు, 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులివ్వాలని,గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.ఆశాలతో ఎన్సిడి ఆన్లైన్ పని చేయించకూడదు. స్ఫూటమ్ డబ్బాలు మోయించకూడదు.పూనమ్ క్లాత్ కూడిన క్వాలిటీ యూనిఫాం సప్లై చేయాలి.ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటిని గుర్తించాలి. ప్రభుత్వ అన్ని ఆస్పత్రుల్లో ఆశాలకు ప్రత్యేకంగా రెస్టు రూమ్లు ఏర్పాటు చేయాలి.ఆశాలకు పనిభారం తగ్గించాలి. పారితోషికం లేని పనులు చేయించకూడదు.ఆశాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న లకపాక రాజు సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు అవుట రవీందర్, యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కవిత , శైలు, పార్వతమ్మ, జానకి, నవనీత, సైదమ్మ, ప్రేమలత, వీరభద్రమ్మ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల్ల సుధీర్ గంజి రాజేష్ సిహెచ్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి పోలీసుల చేతిలో చిన్నారి పై అత్యాచారము, హత్య చేసిన

-నిందితుడుని అరెస్ట్ చేసిన నార్సింగ్ పోలీసులు

-సైబరాబాద్ డిసిపి సి.శ్రీనివాస్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడ ప్రాంతంలో నిర్మాణ కార్మికులు నివసించే లేబర్ క్యాంపులు అధికంగా ఉన్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు తమ పనులకు వెళ్లే సమయంలో పిల్లలను క్యాంపుల్లోనే వదిలి వెళ్తుంటారు. ఈ క్రమంలో 2026 మార్చి 15 రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ఒక వ్యక్తి తన 4 సంవత్సరాల కుమార్తె కనిపించడం లేదని నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సాక్ష్యాలను సేకరించి, పగటి సమయంలో బాలికను తీసుకెళ్లిన అనుమానితుడిని గుర్తించారు. అనంతరం బిస్వా ఓరావ్ అలియాస్ బిషు (25), వృత్తి: మేసన్, వెస్టన్ కన్స్ ట్రక్షన్, పుప్పాలగూడలో పనిచేస్తూ, కాంటినెంటల్ హాస్పిటల్ సమీపంలోని బీఎస్ఆర్ లేబర్ కాలనీలో నివసిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు చిన్నారిపై లైంగిక దాడి చేసి, గొంతు నులిమి హత్య చేసి, తరువాత రాయితో తలపై కొట్టి మృతదేహాన్ని సమీపంలోని పొదలలో పడేశానని ఒప్పుకున్నాడు. నిందితుడు చూపిన ప్రదేశంలో బాలిక మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితుడిని కోర్టులో హాజరుపరిచిన నార్సింగ్ పోలీసులు.

# భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఆశయాల సాధనకు కోసం విద్యార్థులు, యువకులు పాటుపడాలి

డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటి శంకర్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మార్చి 17. (లోకల్ గైడ్).భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ ) భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగం గా నల్లగొండ జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో నేటినుంచి ఈ నెల 23వరకు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా విద్యార్థి, యువజన స్మారకోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది . అందులో భాగంగా మంగళవారం దోడ్డికోమరయ్య భవనం నుండి ప్రకాశం బజార్ స్థానిక క్లాక్ టవర్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం డివైఎఫ్ఐ , ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గల్లి స్థాయిలో కూడా త్యాగాలు చేయని వారిని డిల్లీ స్థాయి లో ప్రచారం చేస్తున్నాయి .తప్ప భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ్ దేవ్ ల త్యాగాలను ప్రచారం చేయడానికి జంకుతున్నాయి.23 సంవత్సరాల వయస్సు లో దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు తృణప్రాయంగా పెట్టిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ లకు భారత రత్న అవార్డు ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం జంకుతున్నారు . భగత్ సింగ్ అందించిన స్ఫూర్తి తో నేటి సమాజంలో విద్యార్థులు, యువకులు వారి ఆశయం సాధనాలు ముందుకు తీసుకు పోవడం కోసం పెద్ద ఎత్తున విద్యార్థి, యువజన సంఘాలు బలమైన పోరాటాలు నిర్వహించి విద్యార్థి, యువకులతో నిజమైన దేశ భక్తి పెంపోందేవిధంగా చూడాలని అన్నారు.భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు గంజాయి , డ్రగ్స్ కు మాదక ద్రవ్యాలకు ఆన్ లైన్ బెట్టింగ్లకు దూరంగా వుంటూఉన్నతమైన స్థానాల్లో ముందుకు పోయే విధంగా ఈ పోటి ప్రపంచంలో నిలబడాలంటే చదువు ఒకటే మార్గమని చదువు కునే నేటి, విద్యార్థులు యువకులు ఆవిధంగా కృష్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపధ్యక్షులు పూలెంల్ల శ్రీకర్ ,డి వై ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శికట్టెల లింగస్వామి, నాయకులు ,కోరే రమేష్,ముస్కు రవిందర్,మారుపాక కిరణ్, పంది నరేష్,సైఫ్,అరూరి ప్రణీత్, జగదీష్,కండె యాదగిరి,బోడ్డు పల్లి నరేష్,అంజి,బాలరాజు,పోకల శశి,శ్రవణ్,నవదీప్,వర్షిత్,హరి తదితరులు.

# అప్రెంటిస్‌షిప్‌లతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయా?



ఖమ్మం: (లోకల్ గైడ్)లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్న శిక్షణ అనంతరం 72 శాతం మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయంటూ కేంద్రం వెల్లడిన్యూ ఢిల్లీ:పరిశ్రమల్లో నైపుణ్య శిక్షణతో యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచే లక్ష్యంతో అమలు చేస్తున్న జాతీయ అప్రెంటిస్‌షిప్ ప్రోత్సాహక పథకం (ఎన్ఏపీఎస్) ఫలితాలపై లోక్‌సభలో చర్చ జరిగింది. పథకం అమలు పరిస్థితులు, అప్రెంటిస్ నియామకాల లక్ష్యాలు, సాధించిన గణాంకాలపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి..మలి విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గత ఆర్థిక సంవత్సరం మరియు ఈ ఏడాదికి సంబంధించి అప్రెంటిస్‌ల నియామకాలు ఎంతవరకు జరిగాయి? ఏ రంగాల్లో శిక్షణ అందిస్తున్నారు? యువతకు ఉపాధి అవకాశాల పెంపులో ఈ పథకం ఎంతవరకు సహకరిస్తోందని ఆయన అడిగారు.దీనికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి లిఖిత సమాధానం ఇచ్చారు. అప్రెంటిస్‌లకు చెల్లించే కనీస భృతిలో 25 శాతం వరకు (గరిష్ఠంగా నెలకు రూ.1500) కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం అందిస్తోందని తెలిపారు. ఈ మొత్తాన్ని నేరుగా డీబీటీ ద్వారా అప్రెంటిస్‌ల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు.లక్ష్యాలు నియామకాలు202425 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం 12 లక్షలు కాగా 9.85 లక్షల మంది అప్రెంటిస్‌లను నియమించినట్లు తెలిపారు.202526 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం 13 లక్షలు కాగా, ఇప్పటివరకు 9.24 లక్షల మంది అప్రెంటిస్‌లను నియమించినట్లు చెప్పారు.ఆటోమొబైల్, సమాచార సాంకేతిక సేవలు, ఎలక్ట్రానిక్స్, రిటైల్, తయారీ, పర్యాటకం, టెలికాం, సరుకు రవాణా తదితర రంగాల్లో అప్రెంటిస్ శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. 72 శాతం అప్రెంటిస్‌లు శిక్షణ అనంతరం పూర్తి స్థాయి ఉద్యోగ అవకాశాలు పొందినట్లు వెల్లడైందన్నారు.వ్యవస్థ బలోపేతానికి చర్యలుఅప్రెంటిస్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు భృతిలో 36 శాతం పెంపు, మిశ్రమ శిక్షణ విధానం, వికలాంగులకు అవకాశాలు, కొత్త రంగాల్లో అప్రెంటిస్ అవకాశాల విస్తరణ వంటి చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

# కరాటే ఓవరాల్ ఛాంపియన్ షిప్ గా త్రివేణి




ఖమ్మం: లోకల్ గైడ్:రెండు తెలుగు రాష్ట్రాల షోటోకాన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీలను స్థానిక ఎంబి గార్డెన్స్ ఖమ్మం నందు, వినోద్ కరాటే అకాడమీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యార్థిని విద్యార్థులు పలు విభాగాలలో బహుమతులను గెలుచుకున్నారు, త్రివేణి కరాటే మాస్టర్ వీరన్న బెస్ట్ రిఫరీ అవార్డును గెలుచుకున్నారు అలాగే త్రివేణి పాఠశాల ఓవరాల్ ఛాంపియన్షిప్ ను గెలుచుకుంది. త్రివేణి పిల్లలు ఈ అవార్డులు గెలుచుకోవడం పట్ల పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేస్తూ మున్ముందు జాతీయస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ త్రివేణి పిల్లలు చదువులు ఆటపాటల్లోనే కాకుండా ఇలాంటి స్వీయ రక్షణ విద్యలో కూడా ముందుంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ వినోద్ పాల్గొని పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వినోద్ మాట్లాడుతూ కరాటే స్వీయ రక్షణకు అలాగే శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఈ బహుమతి ప్రదానోత్సవం లో పాఠశాల కరాటే మాస్టర్ వీరన్న వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు

# దొంతి కుంట చెరువు సర్వే కంటితుడుపు చర్యేనా?

లేక ఆక్రమణదారుల గుండెల్లో వణుకేనా?

మొదలైన దొంతికుంట సర్వే!



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :ఏళ్ల తరబడి సాగుతున్న అక్రమాల పర్వం, పాలకుల ఉదాసీనత, అధికారుల అండదండలు వెరసి 35 ఎకరాల విస్తీర్ణం కలిగిన దొంతి కుంట చెరువు నేడు 23 ఎకరాలకు కుంచించుకుపోయింది. మినీ ట్యాంక్ బండ్ పేరుతో ప్రభుత్వం రూ.5 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ, ఆ పనుల వెనుక సామాన్య రైతు ప్రయోజనాల కంటే ఆక్రమణదారుల స్వార్థమే ఎక్కువగా కనిపిస్తోందని ఆయకట్టు రైతాంగం గగ్గోలు పెడుతోంది. ఆలస్యంగానైనా కళ్లు తెరిచిన యంత్రాంగం బుధవారం సర్వే ప్రారంభించడంతో, ఈ సర్వే నిజంగా చెరువును కాపాడుతుందా? లేక ఆక్రమణలకు అధికారిక ముద్ర వేస్తుందా? అన్నది చర్చనీయాంశంగా మారింది.చెరువును సుందరీకరించాలన్న తలంపు మంచిదే అయినా, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలు రైతులను ఆందోళనలో పడేస్తున్నాయి. ఆయకట్టుకు నీరు అందించాల్సిన కాలువలను వెంచర్ల పేరుతో పూడ్చివేస్తుంటే, అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని రైతులు ప్రశ్నిస్తున్నారు. పంట చేతికి వచ్చే తరుణంలో అభివృద్ధి పేరుతో చెరువు నీటిని తోడేయడం రైతుల పొట్ట కొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బఫర్ జోన్, ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధులను పట్టించుకోకుండా చెరువు గర్భంలోనే సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం వెనుక అదృశ్య హస్తాలు ఎవరివి? చెరువు రక్షణ కవచంలా ఉండాల్సిన



పంచాయతీరాజ్ శాఖే, అక్రమాలకు రాజమార్గం వేసిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువు స్థలంలో సిమెంట్ రోడ్లు వేయడం ద్వారా ఆక్రమణదారులకు పరోక్షంగా హక్కులు కల్పించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆక్రమణదారులు విదిల్చే తైలాల కోసం అశ్వారావుపేట ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని రైతాంగం తీవ్రంగా విమర్శిస్తోంది. రైతుల పోరాట ఫలితంగా ఎట్టకేలకు ప్రభుత్వం సర్వేకు శ్రీకారం చుట్టింది. 35 ఎకరాల చెరువు 23 ఎకరాలకు ఎలా మారింది? మిగిలిన 12 ఎకరాల చెరువు గర్భం ఏమైంది? ఇప్పుడు చేస్తున్న సర్వేలో పాత రికార్డుల ప్రకారం హద్దులు నిర్ణయిస్తారా? లేక ప్రస్తుతం ఉన్న ఆక్రమణలను మినహాయించి కొత్త హద్దులు గీస్తారా?" అని రైతులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. పాత రెవెన్యూ రికార్డుల ప్రకారం 35 ఎకరాల విస్తీర్ణాన్ని గుర్తించాలని, చెరువు గర్భంలో అక్రమంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను డ్రైనేజీలను తక్షణమే తొలగించాలని, ఆయకట్టు కాలువలను పునరుద్ధరించి రైతులకు సాగునీటి భరోసా కల్పించాలని, ఆక్రమణలకు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. సర్వే పూర్తయ్యాక ప్రభుత్వం తీసుకునే చర్యలే ఈ చెరువు భవిష్యత్తును తేల్చనున్నాయని, ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా కఠినమైన చర్యలు ఉండాలని, లేనిపక్షంలో అశ్వారావుపేట రైతాంగం ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు సిద్ధమవుతోందని సమాచారం.

# గుండ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

-మమతా హాస్పిటల్ సౌజన్యంతో వైద్య సేవలు




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మమతా హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్ డాక్టర్లు రాధిక, ఆప్తమాలజీ గాయత్రి, ఆర్థోపెడిక్స్ మానస, గైనకాలజీ సంగీత, న్యూరాలజీ విభాగాల వైద్యులు సేవలు అందించారు. ఈ సందర్భంగా రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు, సలహాలు, మందులు ఉచితంగా అందించారు. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి రిఫర్ చేసే సదుపాయం కూడా కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరానికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య సేవలను వినియోగించు కున్నారు. ఈ కార్యక్రమంలో మమతా హాస్పిటల్ క్యాంపు మేనేజర్ ఆంజనేయులు గౌడ్, మానస రెడ్డి, మీడియా ప్రతినిధులు కృష్ణ, రవీందర్ రెడ్డి, వైద్య సిబ్బంది, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేద్దాం

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట మార్చి 17(లోకల్ గైడ్ ):జిల్లాలో విద్యాభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. నారాయణ పేట జిల్లా కలెక్టర్ గా బాధ్యత లు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో పి ఆర్టి యు టిఎస్ నారాయణపేట జిల్లా బృందం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను నోటు పుస్తకాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు పిఆర్టియు నాయకుల తో మాట్లాడుతూ నారాయ ణపేట జిల్లాలో పాఠశాలలు చాలా చక్కగా పనిచేస్తున్నా యని రికార్డు ఉంది దానిని అలాగే కొనసాగిస్తూ జిల్లాలో విద్యాభివృద్ధికి అందరం కలి సి పనిచేద్దామని అన్నా రు. ఉపాధ్యాయులకు సంబంధిం చిన ఏమైనా సమస్యలు ఉంటే అందరూ ఎప్పుడైనా కలవచ్చు అని, వారికి పరి ష్కారం చేద్దామన్నారు.ము ఖ్యంగా వేసవి ప్రారంభమై నందున పాఠశాలలో పరిశుభ్రమైన తాగునీరు, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనము, మూత్రశాల నిర్వహణ ఉండే విధంగా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షు లు , ప్రధాన కార్యదర్శి జనా ర్దన్ రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లా డుతూ జిల్లాలో జిల్లా పరిష త్ లో పనిచేయుచున్న ఉపా ధ్యాయుల అకాల మరణం వలన వారి కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతు న్నాయని వారికి ఆధారపడి ఉన్న వారిని కారుణ్య నియ మాకాలలో నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మండల అధ్యక్షులు ఎం రఘువీర్ దామరగిద్ద మండల అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయ ణరెడ్డి రమేష్ జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ టిఆర్టి సీనియర్ నాయకులు శ్రీనివాస్ మహేష్ శేఖర్ రెడ్డి వెంకటేష్ బాలాజీ వెంకటేష్, రఘు రవికుమార్ వెంకట్ రాములు విమాన్స్ తదిత రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంస్కృతి అవగాహన, సృజనాత్మకతకు ఫుడ్ ఫెస్టివల్ వేదిక

-కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చంద్రారెడ్డి





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయ అలవాట్లపై అవగాహన పెంపొందించడంతో పాటు సృజనాత్మకతను వెలికితీయడంలో ఫుడ్ ఫెస్టివల్ కీలక పాత్ర పోషిస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చంద్రారెడ్డి, అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం బొల్లారంలోని వాగ్దేవి స్కూల్ యూనిట్-2లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌కు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా పులిహోర, బిర్యాని, పానీ పూరి, చాట్, స్వీట్స్, చల్లని పానీయాలు వంటి వంటకాలను తయారు చేసి ప్రదర్శించడం ఆకట్టుకుంది. అంతిరెడ్డి గారి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..వాగ్దేవి పాఠశాల విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం అభినందనీయమని, వంటకాల రుచి, ప్రదర్శన అందరినీ ఆకర్షించాయని అన్నారు. స్కూల్ నిర్వాహకులు అంబవరం ఉదయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులలో స్వయం ప్రతిభ, బాధ్యత భావం, వ్యాపార దృక్పథం పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, పాఠశాల నిర్వాహకులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉచిత మంచినీటి సరఫరా కోసం బీజేపీ నాయకుడి ఒకరోజు దీక్ష



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కాలుష్య ప్రభావిత ప్రాంతమైన బొల్లారంలో ప్రజలకు ఉచితంగా మంచినీటి సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు కె.జె.ఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి మంగళవారం పాత పంచాయతీ కార్యాలయం ఎదుట ఒకరోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రాంతంలో కాలుష్యం తీవ్రంగా పెరిగి భూగర్భ జలాలు కూడా కలుషితమయ్యాయని తెలిపారు. కాలుష్య ప్రభావిత ప్రాంతాలకు ఉచిత తాగునీటి సరఫరా చేయాలని సుప్రీంకోర్టు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినప్పటికీ, వాటిని అధికారులు అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. వెంటనే ఆదేశాలను అమలు చేసి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాయంత్రం సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి దీక్షా స్థలానికి చేరుకుని నిమ్మరసం అందజేసి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు టీ.రవీందర్ రెడ్డి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ.మేఘన రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి, శ్రీకాంత్ చారి, సమ్మయ్య, శివ, దిలీప్ కుమార్, అరుణ్, కిషోర్ చారి, విష్ణు చారి, లక్ష్మీదేవి, సంతోష్, యశ్వంత్, సురేష్, ధనుంజయ్, ప్రధాన కార్యదర్శి అఖిల్ కుమార్, మోహిత్, తదితరులు పాల్గొన్నారు.




## పిల్లలు నాకే పుట్టారా?..
# డీఎన్ఏ టెస్టుల కలకలం

ఆఫ్రికా దేశం ఉగాండాలో ఓ కొత్త సామాజిక సమస్య తలెత్తింది. తాము ప్రాణంగా పెంచుకుంటున్న పిల్లలు తమకు పుట్టినవారేనా అన్న అనుమానంతో పురుషులు భారీ సంఖ్యలో డీఎన్ఏ పితృత్వ పరీక్షల చేయించుకునేందుకు ఆసక్తి కనబరుస్తుండటం బాధకరం. అయితే, ఈ పరీక్షల ఫలితాలు వారి జీవితాలను అల్లకల్లోలం చేసి కాపురాలను కూల్చేస్తున్నాయి. ప్రస్తుతం ఉగాండ దేశంలో ఈ ధోరణి ఏ స్థాయిలో ఉందంటే, సాక్షాత్తు ప్రభుత్వమే రంగంలోకి దిగి "గుండె ధైర్యం ఉంటే తప్ప ఈ పరీక్షలకు వెళ్లొద్దు" అని సలహా ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇటీవల కంపాలాలోని ఓ సంపన్న విద్యావేత్త కేసు దేశవ్యాప్తంగా ప్రకంపనం సృష్టించింది. కోర్టు ఆదేశాల మేరకు జరిగిన డీఎన్ఏ పరీక్షలో, ఆయన ముగ్గురు పిల్లల్లో ఒకరు ఆయనకు పుట్టలేదని తేలింది. స్థానిక మీడియాలో ఈ వార్త విపరీతంగా హల్‌చల్ చేయడంతో, ఒక్కసారిగా చాలామంది పురుషుల్లో తమ సంతానంపై సందేహాలు మొదలయ్యాయి. ఇదే అదనుగా దేశవ్యాప్తంగా డీఎన్ఏ పరీక్షా కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిసిపోయాయి.

ఆఖరికి రేడియోలు, ట్యాక్సీలపై కూడా ఈ టెస్టులకు సంబంధించిన ప్రకటనలు హోరెత్తించేస్తున్నాయి. మరోవైపు ఉగాండా అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి సైమన్ పీటర్ ముండేయా ప్రకారం, స్వచ్ఛందంగా డీఎన్ఏ పరీక్షలు చేయించుకుంటున్న వారిలో 95% పురుషులే ఉంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే, వీరిలో 98% మందికి పైగా ఫలితాలు తామే ఆ పిల్లలకు జీవసంబంధ తండ్రులు కారని నిర్ధారిస్తున్నాయి. దాంతో కుటుంబాలు విచ్ఛిన్నమై..ఎన్నో ఏళ్ల బంధాలు తెగిపోతున్నాయి.

### అలా చేయడం నేరం..


దీంతో ఈ సంక్షోభాన్ని చక్కదిద్దేందుకు మతపెద్దలు, తెగల నాయకులు రంగంలోకి దిగుతున్నారు. ఈ మేరకు స్థానిక గిరిజన నాయకుడు మోసెస్ కుటోయ్ వంటి సంప్రదాయ పెద్దలు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. తన దగ్గరకు వచ్చే కుటుంబ వివాదాలను పరిష్కరించే క్రమంలో..తాను కూడా తన తండ్రి పోలికతో ఉండనంటూ ఉదాహణగా చెప్పి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అదీగాక ఇలా పిల్లల పితృత్వాన్ని శంకించడం పూర్వకాలంలో పెద్ద నేరమని, జరిమానా కూడా విధించేవారంటూ గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ వివాదాలు ఎక్కువగా ఆస్తి పంపకాలు, విడాకుల సమయంలోనే జరుగుతున్నట్లు సమాచారం. నిజానికి మత పెద్దల మాటలు ఒకప్పుడు కుటుంబాలను విచ్ఛిన్నం అవ్వకుండా కాపాడేవి. కానీ ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ చేదు నిజాన్ని నిగ్గుతేల్చి చెప్పేయడంతో, ఉగాండా సమాజం తీవ్రమైన కలవరపాటుకి గురవుతోంది.

### అదే ఈ సమస్యకు మూలం..

ఇక ఆఫ్రికా సంప్రదాయం ప్రకారం మహిళ తన భర్తకు సంతానాన్ని కని ఇవ్వకపోతేవిడాకులు ఇవ్వడం లేదా ఆమెను ఇంటి నుంచి బయటకు పంపడం చేసే వారు. చాలా కేసుల్లో పురుషుల్లోనే సంతాన సమస్యలు ఉన్నా, శిక్ష మాత్రం తమకు పడుతుండటంతో చాలా మంది మహిళలు ఇతరులతో కలిసి పిల్లలను కంటున్నారని ఓ అధికారి వెల్లడించారు.

# జీవనశైలి, ఆహారం హోమియోపతి చికిత్సల ప్రభావాన్ని ఎలా ప్రభావితం చేస్తాయి?






లైఫ్ : పిల్లలు, గర్భిణీ స్త్రీలకు హోమియోపతి సురక్షితమేనా..? హోమియోపతి ప్రత్యేకించి ప్రభావవంతంగా ఉండే నిర్దిష్ట పరిస్థితులు లేదా వ్యాధులు ఏమైనా ఉన్నాయా? చికిత్స ప్రక్రియలో హోమియోపతి ప్రాక్టీషనర్ ఏ పాత్ర పోషిస్తాడు? హోమియోపతి మందులు ఎలా తయారు చేస్తారు? సాంప్రదాయ వైద్యంతో పోలిస్తే హోమియోపతి వైద్యం ఎలా పనిచేస్తుంది? దీర్ఘకాలిక రోగాలకు హోమియోపతి మందులు ప్రభావవంతంగా పనిచేస్తాయా? హోమియోపతి మందులు పనిచేసే విషయంలో శాస్త్రీయ ఆధారాలేమైనా ఉన్నాయా..? సాంప్రదాయ వైద్య చికిత్సలతో పాటు హోమియోపతి మందులు తీసుకోవచ్చా..? క్యాన్సర్ కు హోమియోపతిలో చికిత్స ఉందా..? దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు హోమియో వైద్యంతో తగ్గుతాయా..? హోమియో మందులు తీసుకుంటే ఏమేమి తినకూడదు..? హోమియోపతి వైద్య విధానంలో ఎలాంటి వ్యాధులు తొందరగా తగ్గుతాయి..? అల్లోపతి మందులతో పాటు హోమియోపతి మందులు వాడొచ్చా..? దీనివల్ల ఏమైనా ఇబ్బందులు వస్తాయా..? హోమియో మందులు వాడేటప్పుడు ఆహార నియమాలు పాటించాలా..? హోమియోపతి అంటే ఏమిటి..? అది ఎలా పని చేస్తుంది? హోమియోపతి మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు ఏమిటి? హోమియోపతి చికిత్స ఫలితాల విషయంలో సాధారణంగా ఎంత సమయం పడుతుంది..? ఒక నిర్దిష్ట పరిస్థితికి హోమియోపతి నివారణను ఎలా ఎంచుకోవాలి? హోమియోపతి చికిత్స ద్వారా ఎలాంటి వ్యాధులు తొందరగా నయమవుతాయి..? ఈ అంశాలకు సంబంధించి ప్రముఖ హోమియో వైద్య నిపుణులు మధు వారణాసి సాక్షిలైఫ్ కు వివరించారు. ఈ కింది వీడియో చూసి ఆ విశేషాలు ఆయన మాటల్లోనే తెలుసుకోండి.

గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

# డోరేమాన్... ఛోటాభీమ్... కార్టూన్లన్నీ బ్రేస్‌లెట్‌పై!





ఈ డిజిటల్ యుగంలో కార్టూన్లని చూడనీ, ఇష్టపడనీ పిల్లలు ఉండరంటే అతిశయోక్తి కాదేమో! నెలల వయసు నుంచే డోరేమాన్, షిన్-చాన్, ఛోటాభీమ్, మోటూ పత్లూ, కోకోమెలన్ వంటి వీడియోలను తెగ చూస్తుంటారు. ఈ డిజిటల్ యుగంలో కార్టూన్లని చూడనీ, ఇష్టపడనీ పిల్లలు ఉండరంటే అతిశయోక్తి కాదేమో! నెలల వయసు నుంచే డోరేమాన్, షిన్-చాన్, ఛోటాభీమ్, మోటూ పత్లూ, కోకోమెలన్ వంటి వీడియోలను తెగ చూస్తుంటారు. అందులోని క్యారెక్టర్లను చూస్తూ కేరింతలు కొడతారు. అందుకే, వారికి సంతోషాన్నిచ్చే ఆ కార్టూన్ల బొమ్మలను ఊయలకూ వేలాడదీస్తున్నారు అమ్మానాన్నలు. ఈ బొమ్మలను చేతికిచ్చి ఆడుకునేలా చేస్తున్నారు. పిల్లల్ని ఇంకా ఆకర్షించాలని, బ్రేస్‌లెట్లపైనా ఈ కార్టున్లనీ తీర్చిదిద్దుతున్నారు తయారీదారులు. వీటితో పాటు నక్షత్రాలు, సూర్య-చంద్రులు, పువ్వులు, ఆకులు, స్మైలీలు, ఏనుగులు, ఎలుగుబంట్లు... ఇలా ఎన్నెన్నో ఆకృతులు పసిపిల్లల చేతులపై అందంగా అమరిపోతున్నాయి. మరి ఇంకెందుకు ఆలస్యం... బుజ్జాయిల కలల ప్రపంచాన్ని వాళ్లకి బహుమతిగా ఇచ్చేయండి. వీటిని చూసుకుంటూ ఎంత మురిసిపోతారో గడుగ్గాయులు!

# యోగాతో శరీరాన్ని నిర్విషీకరణ..?




లైఫ్ : ఈ రోజుల్లో బాడీ డిటాక్స్ పేరుతో రకరకాల డ్రింక్స్ తాగడం మీరు చూసి ఉంటారు. శరీరం నుంచి విషాన్ని తొలగించడానికి శరీరాన్ని నిర్విషీకరణ చేయడం చాలా ముఖ్యం అని వైద్యనిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి, శరీర నిర్విషీకరణలో శరీరం నుంచి విష పదార్థాలను తొలగించడం,బరువు తగ్గడం వంటివి ఉంటాయి. నిపుణులు కూడా ఎప్పటికప్పుడు శరీరాన్ని నిర్విషీకరణ చేయాలని సిఫార్సు చేస్తున్నారు. శరీరాన్ని నిర్విషీకరణ చేసే ఇలాంటి ఎన్నో విషయాలు ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉంటాయి. మన ఆహారపు అలవాట్లు, జీవనశైలి ఎంత ఆరోగ్యకరమైనవి అనే దానితో సంబంధం లేకుండా యోగా ద్వారా శరీరాన్ని నిర్విషీకరణ చేయవచ్చని మీకు తెలుసా..? మన ఆహారపు అలవాట్లు, జీవనశైలి, వాతావరణంలో మార్పుల వల్ల శరీరం ప్రభావితమవుతుంది. అటువంటి సమయంలో శరీరాన్ని నిర్విషీకరణ చేయడం చాలా అవసరం.

డిటాక్స్..?

శరీరం నిర్విషీకరణ అవసరం ఎప్పుడు అనేది సూచించడానికి మన శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. అవేంటంటే..?

చర్మ సమస్య
కడుపు ఉబ్బరం
కొన్నిశరీర అవయవాల వాపు
బరువు పెరగడం
అలసట

యోగాతో శరీరాన్ని ఎలా డిటాక్స్ చేయవచ్చు..?

యోగా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీన్ని నిరంతరం చేయడం వల్ల శరీరం రోగాల బారిన పడకుండా ఉంటుంది. అయితే యోగా ద్వారా మన శరీరాన్ని నిజంగా నిర్విషీకరణ చేయవచ్చా లేదా? యోగా జర్నల్‌లోని ఒక నివేదిక ప్రకారం, యోగా శరీరాన్ని ని ర్వి షీ క ర ణ చేస్తుందనడానికి ప్రత్యక్ష సమాధానం లేదు. అయితే, కొంతమంది నిపుణులు యోగాకు సంబంధించిన కొన్ని భంగిమలను సూచిస్తారు. ఇవి ప్రయోజనకరంగా ఉంటాయి. కానీ దీనికి శాస్త్రీయ ఆధారాలు లేవు.

కాలేయ నిర్విషీకరణ..

చర్మం, మూత్రపిండాలు,ప్రేగుల వలె, మన కాలేయం కూడా శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది మన శరీరంలోని విష పదార్థాలను తొలగిస్తుంది. అయితే, కాలేయం ఆరోగ్యంగా ఉంటే శరీరంలో డిటాక్స్ ఫికేషన్ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది. అయితే, మన శరీరం సరిగ్గా పనిచేయాలంటే మనం శారీరకంగా చురుకుగా ఉండాలి. ఇతర వ్యాయామాల మాదిరిగానే, యోగా కూడా శరీర విధులను నిర్వహించడంలో సహాయపడుతుంది. మీరు మీ జీవనశైలిలో భుజంగాసన, కపాలభాతి, సలాంబ సర్వంగాసన, బుటి యోగా, పశ్చిమోత్తనాసన వంటి యోగాను చేర్చుకోవచ్చు. దీంతో శరీరంలోని అన్ని విధులు సక్రమంగా సాగుతాయి.

# ముఖం కడుక్కునేటప్పుడు..!





చలికాలంలో అందాన్ని సంరక్షించుకోవడమంటే సవాలే! ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, చక్కటి ఆహార నియమాలు పాటించినా.. చర్మం పొడిబారిపోవడంతో పాటు ఇతర చర్మ సమస్యలు సైతం తలెత్తుతుంటాయి. అయితే వీటన్నింటికీ మనకు తెలియకుండా చేసే కొన్ని పొరపాట్లే కారణం అంటున్నారు సౌందర్య నిపుణులు. చలికాలంలో అందాన్ని సంరక్షించుకోవడమంటే సవాలే! ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, చక్కటి ఆహార నియమాలు పాటించినా.. చర్మం పొడిబారిపోవడంతో పాటు ఇతర చర్మ సమస్యలు సైతం తలెత్తుతుంటాయి. అయితే వీటన్నింటికీ మనకు తెలియకుండా చేసే కొన్ని పొరపాట్లే కారణం అంటున్నారు సౌందర్య నిపుణులు. ముఖ్యంగా ముఖాన్ని శుభ్రం చేసుకునే క్రమంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు.

'నురగ'కు బదులు అవి!

ముఖాన్ని, శరీరాన్ని శుభ్రం చేసుకోవడానికి ప్రస్తుతం వివిధ రకాల ఫేస్‌వాష్‌లు, బాడీ వాష్‌లు అందుబాటులో ఉన్నాయి. ఫోమ్ (నురగ) ఆధారిత వాష్‌లూ లభిస్తున్నాయి. అయితే ఇలాంటివి చలికాలంలో ఉపయోగించడం వల్ల చర్మం మరింత పొడిబారిపోతుందంటున్నారు నిపుణులు. అందుకే ఫోమ్‌కి బదులు జెంటిల్, క్రీమ్ తరహా క్లెన్సర్లు.. వంటివి ఉపయోగిస్తే చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచుకోవచ్చని చెబుతున్నారు.

'డబుల్ క్లెన్సింగ్' వద్దే వద్దు!

కాలమేదైనా చాలామందికి పదే పదే ముఖం కడుక్కోవడం అలవాటు. ఈ క్రమంలోనే కొంతమంది 'డబుల్ క్లెన్సింగ్' పద్ధతిని పాటిస్తుంటారు. అంటే.. ఒకే సమయంలో రెండుసార్లు ముఖం శుభ్రం చేసుకోవడమన్నమాట! ఇందులో భాగంగా తొలుత చర్మంపై ఉన్న జిడ్డును తొలగించుకోవడానికి ఆయిల్ ఆధారిత క్లెన్సర్‌తో ముఖం కడుక్కోవడం, ఆపై నీటి ఆధారిత క్లెన్సర్‌తో చర్మంపై ఉండే చెమట, ఇతర మలినాల్ని తొలగించడం. నిజానికి దీనివల్ల చర్మం మరింతగా పొడిబారిపోతుందంటున్నారు నిపుణులు. అయితే తమ చర్మతత్వాన్ని బట్టి సరైన ఫేస్‌వాష్‌ని ఎంచుకొని.. నిపుణుల సలహా మేరకు నిర్ణీత వ్యవధుల్లో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం అన్ని విధాలా ఉత్తమం అని సూచిస్తున్నారు.

'అతి' అనర్థమే!


ముఖంపై పేరుకున్న మృతకణాల్ని తొలగించుకునే క్రమంలో 'ఎక్స్‌ఫోలియేషన్' ప్రక్రియను పాటించడం మనకు తెలిసిందే! అయితే ముఖం మరింత మృదువుగా మారాలన్న ఉద్దేశంతో ఈ పద్ధతిని ఎక్కువసార్లు పాటించినా చర్మ ఆరోగ్యం దెబ్బతింటుందంటున్నారు నిపుణులు. మరీ ముఖ్యంగా చలికాలంలో ఈ ప్రక్రియ మితిమీరితే మృతకణాలు తొలగిపోవడం మాటేమో గానీ.. చర్మం మరింతగా పొడిబారిపోతుందట!




**ఇవి కూడా!**

ముఖం శుభ్రం చేసుకోవడానికి వేడి నీళ్లు కాకుండా.. చల్లటి నీళ్లు, గోరువెచ్చటి నీళ్లు వాడితే చర్మం పొడిబారిపోకుండా జాగ్రత్తపడచ్చు. మేకప్‌ను తొలగించుకోవడానికి మిసెల్లార్ వాటర్‌ని ఉపయోగించడం మనకు తెలిసిందే! అయితే చలికాలంలో రోజుకొక్కసారైనా వీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం వల్ల చర్మం పొడిబారకుండానే పూర్తిగా శుభ్రపడుతుంది. ముఖ్యంగా ఉదయం లేవగానే, జిమ్ నుంచి వచ్చాక.. ఇలా పలు సందర్భాల్లో చర్మం అలసటను దూరం చేసి ముఖాన్ని మెరిపిస్తుంది అని సూచిస్తున్నారు నిపుణులు.






# కిడ్నీల్లో రాళ్ళు తగ్గుతాయి..



మూత్రపిండాల్లో రాళ్ళు ఉంటే ఆ నొప్పి వర్ణనాతీతం. అనేక కారణాలతో ఈ సమస్య వస్తుంది. దీనికి ఆయుర్వేదంలో కొన్ని పరిష్కారాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం. కిడ్నీల్లో రాళ్ళు చిన్నగా ఉన్నా వాటితో పదే ఇబ్బంది మామూలుగా ఉండదు. ఇవి చిన్నగా ఉన్నప్పుడు వెంటనే తగ్గించుకోవచ్చు. అదే పెద్దగా ఉంటే సర్జరీతో తగ్గించుకోవచ్చు. కిడ్నీల్లో రాళ్ళ సమస్యని దూరం చేసేందుకు కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అందుకోసం ఆయుర్వేద డాక్టర్ కె.కులుదమన్ ఓ కషాయం గురించి చెబుతున్నారు. అదేంటో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు.. సంగన్ ఆకులు 2 గ్రాములు, పచ్చి ఉల్లిపాయ 2 టేబుల్ స్పూన్ల తరుగు, వరి గడ్డి 2 గ్రాములు, నీరు 300 మిల్లీ లీటర్లు, తయారీ విధానం.. నీటిని బాగా మరిగించి అందులో సంగన్ ఆకులు, పచ్చి ఉల్లిపాయ, వరి గడ్డి వేసి మరిగించాలి. ఇవన్నీ కూడా ఆయుర్వేద షాపుల్లో దొరుకుతాయి. వీటిని వేసి మరిగించి 100 మిల్లీ లీటర్లు అయ్యే వరకూ మరిగించండి. ఆ తర్వాత వడకట్టండి. ఈ డ్రింక్ తాగడం కాస్త ఘాటుగా ఉంటుంది. అయితే, దీనిని తాగడం వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుంది.




బెనిఫిట్స్.. ఈ డ్రింక్ తాగితే నొప్పి, మూత్ర విసర్జనలో ఇబ్బంది వంటి సమస్యలు తగ్గుతుంది. దీనిని తాగిన 2, 3 రోజుల తర్వాత మూత్రనాళంలో నొప్పి తగ్గుతుంది. కిడ్నీల్లోని స్టోన్స్ తగ్గుతాయి. దీంతో పాటు..నీరు ఎక్కువగా తాగాలి. మంచి హెల్దీ డైట్ తీసుకోవాలి. లిక్విడ్స్ ఎక్కువగా తీసుకోవాలి. వీటితో పాటు బరువు తగ్గాలి. ఇక కిడ్నీ స్టోన్స్‌కి ఏదైనా చిట్కా వాడాలనుకు న్నప్పుడు ఆయుర్వేద నిపుణులని కలిసి వారి సలహా ప్రకారమే తీసుకోవాలి.



## పీపీ.. డుండుం..
# మూగనోము

వివాహాలు, గృహప్రవేశాలకు సిద్ధమవుతున్నారా... సుముహూర్తాల కోసం చూస్తున్నారా... అయితే ఫిబ్రవరి 18 వరకూ వేచిచూడాలంటున్నారు పురోహితులు. శుక్ర మౌఢ్యమియే ఇందుకు కారణమంటున్నారు. శ్రీవిశ్వావసు నామ సంవత్సరం మార్గశిర శుద్ధ షష్ఠి నుంచి మాఘ మాసం బహుళ అమావాస్య వరకు సుమారు 83 రోజులపాటు ఈ శుక్ర మౌఢ్యమి ఉంటుందని వారు చెబుతున్నారు. అంటే బుధవారం (ఈ నెల 26) నుంచి ఫిబ్రవరి 17 వరకు ముహూర్తాల్లేవన్నమాట. మార్గశిర మాసం ప్రారంభమైన వారం రోజులకే మౌఢ్యమి మొదలు కావడం... వచ్చే పుష్య, మాఘ మాసాల మాసం వరకూ కొనసాగనుండటంతో శుభకార్యాలను వాయిదా వేసుకున్నట్లు పలువురు తెలిపారు. గురు, శుక్ర గ్రహాలు సూర్యుడికి చేరువగా వచ్చే కాలాన్ని మౌఢ్యమిగా వ్యవహరిస్తారని రాజమహేంద్రవరానికి చెందిన పురోహితుడు కృష్ణ తెలిపారు. దీన్ని ఆయా ప్రాంతాలను బట్టి 'మూఢమి' లేదా 'మూఢం' అని అంటారన్నారు. సాధారణంగా శుభకార్యాలు నిర్వహించాలంటే గురు బలం బాగా ఉండాలని... సిరిసంపదలు, సంతోషాలకు శుక్ర గ్రహబలం ఎక్కువగా ఉండాలని పేర్కొన్నారు. మూఢం సమయంలో వివాహం, నూతన గృహప్రవేశం, దేవతా విగ్రహ ప్రతిష్ఠ వంటి కార్యక్రమాలు చేయరని... అయితే కొన్ని అనివార్యమైన, నిత్య కర్మలకు ఈ దోషం వర్తించదని వివరించారు. మాఘ మాసంలో పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాల కోసం ఫంక్షన్ హాళ్లకు డిమాండు ఏర్పడుతుంది. ఈ ఏడాది ముహూర్తాలు లేకపోవడంతో అడిగేవారే లేరని హైదరాబాద్‌కు చెందిన ఓ ఫంక్షన్ హాలు యజమాని తెలిపారు.

# గర్భంలో ఉన్నప్పుడు గుండె సంబంధిత సమస్యలను గుర్తించడం సాధ్యమా..?



లైఫ్ : పుట్టుకతో వచ్చే సాధారణ గుండె సంబంధిత సమస్యలు ఏవి? పిల్లల గుండె సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణాలు ఏమిటి? పిల్లల్లో గుండె జబ్బుల ప్రారంభ లక్షణాలు తల్లిదండ్రులు ఎలా గుర్తించాలి? పిల్లలలో హృదయ వ్యాధి అంటే ఏమిటి? ఇది పెద్దల హృదయ వ్యాధితో ఏ విధంగా భిన్నంగా ఉంటుంది? జన్యుపరమైన కారణాలు పిల్లల హృదయ లోపాలకు ఎలా దోహదపడతాయి? తల్లికి ఎలాంటి ఆరోగ్య పరిస్థితుల కారణంగా బిడ్డకు గుండె సమస్యలు వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి? గర్భధారణ సమయంలో వైరల్ ఇన్ఫెక్షన్లు బిడ్డ హృదయంపై ప్రభావం చూపుతాయా? గర్భధారణ సమయంలో ఆహారం లేదా జీవనశైలి హృదయ లోపాలకు కారణమా? పిల్లల హృదయ సమస్యలను గుర్తించడానికి ఏ పరీక్షలు చేస్తారు? ఫీటల్ ఎకో ద్వారా పుట్టుకకు ముందే హృదయ లోపాలను ఎంతవరకు గుర్తించగలం? తల్లిదండ్రులు ఎప్పుడు పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్‌ను సంప్రదించాలి?

# మే 11వ తేదీ నుండి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా జనగణన

మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త ప్రకటన

2027 మార్చి వరకు

కొనసాగ నున్న గణన ప్రక్రియ



మహబూబ్ నగర్ మార్చ్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)అభివృద్ధి సంక్షేమ పథకాలు,మౌలిక వసతులు,ప్రణాళిక ల రూపకల్పన లో జనాభా గణన ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో చార్జి అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అని, 2011 జనాభా గణన తర్వాత 2021 లో నిర్వహించ వలసిన ఈ ప్రక్రియ కోవిడ్ కారణంగా ఆలస్యంగా జనాభా గణన 2027 లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలలో జనాభా పరంగా,పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, తెలిపారు.జన గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్,హౌస్ ఎన్యూమరేషన్), గృహాల గణన, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని, రెండవ దశలో జన గణన (పాపులేషన్ ఎన్యూమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు.ఈ సంవత్సరం జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అంటే ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా మరియు గృహాల గణనలో ఇంటి నిర్మాణం (కచ్చా పక్కా,తదితర,) ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు.జనాభా లెక్కలు సేకరించడం ఒక ముఖ్యమైన బాధ్యతతో పాటు సవాలుతో కూడుకున్న పని అని ఆమె పేర్కొన్నారు. అందుకు అధికారులు శిక్షణ లో తెలియచేసే ప్రతి విషయాన్ని అవగాహన చేసుకోవాలని,ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారుప్రతి ఇంటిని, ప్రతి వ్యక్తిని తప్పకుండా గణనలో చేర్చాలని అధికారులకు ఆమె ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి ఉపాధి కోసం వచ్చిన వలస కూలీలను కూడా గణనలో చేర్చి వారి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, పైస్థాయి అధికారులతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ సమస్యలను పరిష్కరించుకుని జనగణనను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ కార్యాలయం ఏ .డి.అర్ధ నారీశ్వర సామిపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను సి.ఎం.ఎం.ఎస్ పోర్టల్ ద్వారా హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ చేయడం ,స్వయంగా చేయడం శిక్షణ లో వివరించారుజిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జన గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించార ఈ కార్యక్రమంలో జడ్.పి. సి.ఇ.ఓ,ఇంచార్జి డి.పి.ఓ వెంకట రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,జిల్లా మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సహజ వ్యవసాయం వైపు రైతులు ముందుకు రావాలి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు



దుమ్ముగూడెం : లోకల్ గైడ్ :దుమ్ముగూడెం మండలం పర్ణశాల రైతు వేదికలో మంగళవారం సహజ వ్యవసాయం పై ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ప్రారంభించి రైతులకు మార్గదర్శకత్వం అందించారు.శిక్షణలో భాగంగా సహజ వ్యవసాయం పద్ధతులు, వాటి ప్రాముఖ్యత, ఖర్చు తగ్గింపు విధానాలు, నేల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అధికారులు రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు తగ్గించి సహజ వనరులను వినియోగించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న రైతులకు అవసరమైన వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. రైతులు సహజ వ్యవసాయాన్ని ఆచరణలో పెట్టి స్థిరమైన వ్యవసాయ విధానాల వైపు ముందడుగు వేయాలని బాబురావు సూచించారు.

## హుస్నాబాద్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి17:మొక్కజొన్న రైతుల సౌకర్యార్థం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రైతులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడి, రైతులు పండించిన మొక్కజొన్న అమ్మకానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరినట్లు మంత్రి పేర్కొన్నారు. దీనిపై వెంటనే స్పందించిన తుమ్మల నాగేశ్వరరావు, హుస్నాబాద్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోళ్లకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి, బొలిశెట్టి శివయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, వ్యవసాయ మరియు మార్క్‌ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.అదేవిధంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా మరియు రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే పూర్తి స్థాయిలో మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు.

## సోషల్ మీడియాలో అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

-సైబరాబాద్ సైబర్ క్రైమ్ డిసిపి



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో అసభ్యకర, అభ్యంతరకర వ్యాఖ్యలు పోస్టు చేసిన కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఛేదించి, సంబంధిత నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు కోటిపల్లి వెంకన్నగా గుర్తించారు. అతను సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తూ ఖాళీ సమయాలలో ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ వీక్షించేవాడు. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో సాక్షి న్యూస్ పేజీ ద్వారా పోస్టు చేసిన నటి రేణు దేశాయ్ వీడియోను వీక్షించిన అనంతరం, తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అసభ్యకర వ్యాఖ్యను పోస్టు చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, మార్చి 17న మాధాపూర్ ప్రాంతంలో ఉన్న నిందితుడిని పట్టుకుని, కారణాలు తెలియజేసి గచ్చిబౌలి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో భాగంగా, ఆ వ్యాఖ్యను పోస్టు చేయడానికి ఉపయోగించిన వివో మొబైల్ ఫోన్‌ను నిందితుడు సమర్పించాడు. సోషల్ మీడియా వేదికలను ఉపయోగిస్తున్నవారు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. అసభ్యకర, అపకీర్తికర లేదా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం చట్టపరమైన చర్యలకు దారి తీస్తుంది. ఏవైనా సైబర్ నేరాలు గమనించినట్లయితే సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలి.


## కన్నాయిగూడెంలో సహజ వ్యవసాయం శిక్షణ కార్యక్రమంలో నేచురల్ ఫార్మింగ్ కిట్ల పంపిణీ




ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్: జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) భాగంగా ములుగు జిల్లా, ఏటూరినాగారం నియోజకవర్గం కన్నాయిగూడెం రైతు వేదికలో సర్వాయి, భూపతిపురం గ్రామాల రైతులకు మంగళవారం ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహజ వ్యవసాయం ప్రాధాన్యత, పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. తదనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా సహజ వ్యవసాయం గురించి రైతులకు మార్గదర్శనం చేశారు. రైతులు ఆధునిక పద్ధతులతో పాటు ప్రకృతి అనుకూల వ్యవసాయ విధానాలను అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ నేచురల్ ఫార్మింగ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి కళ్యాణి, సీఆర్పీ కమల, సౌజన్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## నర్మెట్టలో 2022 వరకు రైతు మహోత్సవం

22న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి17:రైతుల అభివృద్ధి, ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం లక్ష్యంగా నర్మెట్టలో ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతు మహోత్సవం నిర్వహించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత & జౌళి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఈ మహోత్సవంలో వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక రంగాలకు సంబంధించిన ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయబడనున్నాయి. అదేవిధంగా బ్యాంకులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఫ్పీఓలు), స్టార్టప్‌లు మరియు ప్రైవేట్ కంపెనీల ప్రదర్శనలు నిర్వహించబడతాయి. అధికారులు, శాస్త్రవేత్తలతో రైతులకు ప్రత్యక్షంగా మాట్లాడే ముఖాముఖీ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయబడతాయి.ఈ కార్యక్రమంలో భాగంగా 22వ తేదీ సాయంత్రం 4 గంటలకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం చేయడంతో పాటు రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు.కావున ప్రజాప్రతినిధులు, ఆదర్శ రైతులు మరియు రైతు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

## ప్రజాపాలన కార్యాచరణలో 99 రోజుల ప్రణాళిక

రోడ్డుకు మహర్ధశ సర్పంచ్ మోతి వీరస్వామి అడ్డగోడ ఐలయ్య



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మర్చి 16 : సింగరేణి మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ లో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలోని చీమలవారిగూడెం గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి ముందున్న రహదారి నుండి బుగ్గవాగు బ్రిడ్జి వరకు రహదారికీ ఇరువైపులా ఉన్న ముళ్ల కంపలను , చెత్త చేదారాలను కార్యాచరణ లో భాగంగా శుభ్రం చెయ్యడం జరిగింది. ఈ సందర్బంగా గా సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు గ్రామాల్లో ఉన్న ప్రతీ ఒక్క ఇంటి సభ్యుడు తన వంతు విధిగా కార్యాచరణ కార్యక్రమం లో హాజరై , గ్రామ రహదారులు శుభ్రతలో వన్నే తెచ్చుటకొరకు పాల్పంచుకోవాలని గ్రామ ప్రజలకు విన్నవించినాడు . ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు చెవుల కళావతి , చీమల సర్వయ్యా , పంచాయతీ కార్యదర్శి వీసాం రవి కుమార్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు అడ్డగోడ ఐలయ్య , గ్రామ పెద్దలు కోటయ్య , వెంకట నర్సయ్య , భద్రయ్య , వెంకటేశ్వర్లు , మల్టిపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ - భద్రాచలం రోడ్ రైల్వే లైన్ కొలిక్కిరాని పరిహారం చెల్లింపు

రైల్వే లైన్ భూసేకరణపై జే సీ తో సమావేశం సర్పంచ్ టోనీ




కారేపల్లి, మార్చి 17 లోకల్ గైడ్: డోర్నకల్- భద్రాచలం రోడ్ రైల్వే లై న్ డబ్లింగ్ పనుల కోసం భూ సేకరణ చేసిన భూములకు రేటు విషయంలో చర్చించేందుకు ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ నివాస్ రెడ్డి, స్పెషల్ డి ప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వాసితులు కోరిన రేటును నిర్ణయించేందుకు అధికారులు అంగీకరించకపోవడంతో చర్చలు కొలిక్కి రాలేదు. వ్యవసాయ భూమికి ఎకరానికి రూ.91 లక్షల చొప్పున , ఇళ్ల స్థలాలకు గజానికి రూ.20 వేల చొప్పున ప రిహారం చెల్లించాలని బాధితులు అధికారులను కోరారు. ఆ రేటు సాధ్యపడదని అధికారులు తేల్చివేస్తూ వ్యవసాయ భూమికి ఎకరానికి రూ.18 లక్షలు , ఇళ్ల స్థలాలకు గజానికి రూ.6,300 చెల్లిస్తామని స్పష్టం చేశారు. నిర్మించిన ఇళ్ల విషయంలో మున్నీర్ అనే బాధితుడి ఇంటికి ఆర్ అండ్ బి అధికారుల ఎస్టిమేషన్ అదనంగా కల్పించే పరిహారంతో రూ.46 లక్షలు వస్తాయని ఉదాహరిస్తూ అధికారులు ప్రకటించారు.ఏజెన్సీ ప్రాంతాల భూసేకరణలో చెల్లించిన రేట్లనే చెల్లిస్తామని అధికారులు పేర్కొనడంతో దానికి నిర్వాసితులు అంగీకరించలేదు. నాన్ ఏజెన్సీ విషయంలో అక్కడి భూముల ధరలను కూడా పరిగణలో కి తీసుకుని మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని బాధితులు కోరారు . మరోసారి ఏర్పాటు చేసే సమావేశం నాటికి ఆలోచించుకుని నిర్ణయం తెలపాలని అధికారులు పేర్కొన్నారు . రైతులు , ఇళ్లు కోల్పోయిన వారు కోరిన విధంగా పరిహారాన్ని చెల్లించి న్యాయం చేయాలనీ కోరుతూ సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ ( టోనీ ) ఆధ్వర్యంలో జే సీ. శ్రీనివాసరెడ్డి కీ ప్రత్యేకంగా నిర్వసితులు విన్నతీ పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం లో సింగరేణి మండల తహసీల్దార్ ఆనంతుల రమేష్, రైల్వే జే ఈ. శ్రీకాంత్ , రెవిన్యూ ఇన్స్పెక్టర్ జగదీష్, జీ పీ వో బంపర్ పాల్గొన్నారు.

## కారేపల్లి జామే మజీద్ కు ఏ సీ వితరణ


-ధాతలు ఆజం కుటుంబ సభ్యులు




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 17 : కారేపల్లి మండల కేంద్రంలోని జామే మజీద్ యందు స్వర్గీయ రైల్వే ఎంప్లాయ్ షేక్ . సర్దార్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సుమారు 60,000 / రూపాయల విలువగా ఏ సీ రిఫ్రిజరేటర్ ను ఆ ఆల్లా కొరోకు వచ్చే భక్తుల కొరకు మసీద్ కు డొనేట్ చేసినారు. ఈ కార్యక్రమం లో జామే మజీద్ అధ్యక్షులు షేక్. మునిరుద్దీన్ పటేల్ , ఉపాధ్యక్షులు షేక్. షఫీ , షేక్. అబ్దుల్ మతీన్, యాకుబ్ పాషా , షేక్. జహీర్ , షేక్. జావీద్ , మహమ్మద్ రెహమాన్ ఫిరోజ్ , షేక్. రియాజ్ , షేక్. జాఫర్, మహబూబ్ పాషా , షేక్. యాకుబ్ , ఇస్మైల్ అతీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం విషయంలో ముందస్తు జాగ్రత్త తీసుకోవాలి

-ఇమ్మడి తిరుపతి రావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మర్చి : మారుతున్న జీవన శైలిలో ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు కోరారు .సింగరేణి మండల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ సిబ్బంది యొక్క సేవలు ప్రజలకు ఏవిధంగా అందుతున్నాయి అనీ తెలుసుకునేందుకు మంగళవారం రోజు ఆసుపత్రిని సందర్శించారు . ప్రజలకు ఏవిధంగా వైద్యం అందుతుంది , ఏ రకమైన టెస్ట్ లు అందుబాటులో ఉన్నాయి అని డాక్టర్స్ ను అడిగి తెలుసుకున్నారు తదనంతరం తాను కూడా కరోనా మహమ్మరి వచ్చి పోయినా తర్వాత మానవళి జీవన శైలిలో ఎన్నో మార్పులు వచ్చినయ్ అనీ, ఆరోగ్యం విషయం లో ముందస్తు టెస్టులు చేయించు కోని జాగ్రత్త పడాలని అన్నారు . ఈ సందర్భంగా ఇమ్మడి మాట్లాడుతూ ... సింగరేణి మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రజల జీవన శైలి , తీసుకునే ఫుడ్ ను దృష్టి లో పెట్టుకుని , డాక్టర్స్ సలహా మేరకు టెస్ట్ లు చేయించుకుని ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక గ్రామీణ ప్రాంతల్లో ప్రభుత్వ డాక్టర్స్ మెరుగైన వైద్యం అందిస్తూ ప్రజలకుం అందుబాటులో ఉంటున్నారని అన్నారు . కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్దేబోయిన మల్లేష్ , ఆవుల క్రిష్ణ సాగర్ (నూడిల్స్ పాయింట్ ) , పచ్చి పాల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.


## అమీన్పూర్‌లో ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ డివిజన్ పరిధిలోని జానకంపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమం భక్తుల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్‌తో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం మొత్తం భక్తి భావంతో నిండిపోయి, గ్రామస్థుల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగింది. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రజా ప్రతినిధులు పాల్గొనడం ద్వారా ప్రజలకు దగ్గరవడంతో పాటు, స్థానిక సంప్రదాయాలకు ప్రోత్సాహం లభిస్తుంది. అలాగే, ఈ జాతరలు గ్రామీణ సంస్కృతి పరిరక్షణకు, భక్తి భావన పెంపొందించడానికి ముఖ్య వేదికలుగా నిలుస్తున్నాయి. ఈ వేడుకలు అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాండు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, ఐలాపూర్ నర్సింగరావు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి సమగ్ర భూ రీసర్వే చేయించుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



లోకల్ గైడ్/ సంగారెడ్డి :సంగారెడ్డి జిల్లా లోభూములకు సంబంధించిన వివాదాలు తగ్గించి రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా పాల్గొని తమ భూములను రీ సర్వే చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. భూములకు సంబంధించిన సమస్యలు, సరిహద్దు వివాదాలు తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమాన్ని రైతులు వినియోగించు కోవాలన్నారు.మంగళవారం నాగలిగిద్ద, మండలంలోని వల్లూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని భూముల రీసర్వేపై గ్రామ ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఎంపిక చేసిన 17 గ్రామాల్లో సమగ్ర భూ రీసర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.రెవెన్యూ మరియు అటవీశాఖ అధికారుల సమన్వయంతో ఆధునిక రోవర్ సాంకేతికతను వినియోగించి వ్యవసాయ భూముల రీసర్వే నిర్వహించి, భూముల ఖచ్చితమైన హద్దులను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత భూములపై ఉన్న అనేక వివాదాలు తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు.భూముల కొలతలు సరిగ్గా నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను రీసర్వే చేయించుకుంటే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేత



తుర్కపల్లి, మార్చి 17 (లోకల్ గైడ్ )తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్టును ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,సర్పంచులు సోమల్ల వెంకటేశం ,బొత్త రాములు, నాయకులు ధోనికన వెంకటేష్ యాదవ్ , బాలు యాదవ్ ,వార్డు సభ్యులు, ఆర్ ఐ జహంగీర్, సీనియర్ అసిస్టెంట్ సలీం, కార్యాలయ సిబ్బంది, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.



జడ్చర్ల మార్చ్ 17 లోకల్ గైడ్.జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలో ని నర్సింగ్ తాండ గ్రామపంచాయతీలోనీ ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మొగలి అంజయ్య కూతురు మొగలి ఐశ్వర్య వివాహానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్,ఉపసర్పంచ్ యాదగిరి,మాజీ ఉపసర్పంచ్ , వార్డు మెంబర్లు శ్రీను నాయక్,లచ్చిరాం నాయక్,నారు నాయక్,శంకర్,దేవి,మాజీ వార్డు మెంబర్లు చెన్నయ్య,యాదయ్య,లక్ష్మయ్య,గ్రామస్తులు జంగయ్య,మొగిలి కృష్ణయ్య,మొగిలి వెంకటయ్య,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మినీ ట్రాక్టర్లు కూరగాయల మినీ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి.

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్





నల్లగొండ. ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చి 17 .(లోకల్ గైడ్).ఉద్యాన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మినీ ట్రాక్టర్లు, కూరగాయల మినీ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉద్యాన రైతులకు సమీకృత ఉద్యాన మిషన్ కింద 40 శాతం సబ్సిడీపై 3 మినీ ట్రాక్టర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాగా జిల్లాకు 30 మినీ ట్రాక్టర్లు రాగా మొదటి విడతన ముగ్గురికి వీటిని అందజేశారు.అంతేకాక 1250 మంది ఉద్యాన రైతులకు ఒక్కొక్కటి 550/- రూపాయల విలువ చేసే 5 రకాల కూరగాయలు, ఆకుకూరల మినీ కిట్లను రైతులకు అందజేయనున్నారు. కాగా జిల్లాలోని 8 డివిజన్లోని ఉద్యాన రైతులకు అందించనున్నారు. వేసవిలో ఈ కూరగాయలు,ఆకు కూరలు పండించేందుకు రైతులకు అందించనున్నారు.రైతులు కూరగాయల మినీ కిట్లను, అలాగే మినీ ట్రాక్టర్లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మినీ ట్రాక్టర్లతో పాటు, వాటికి అవసరమైన రోటవేటర్లు, నాగళ్ల వంటివి కావాలని ఉద్యాన రైతులు జిల్లా కలెక్టర్ తో కోరగా ,వచ్చే ఆర్థిక సంవత్సరం వీటిని అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఉద్యాన శాఖ డిడి సుభాషిణి,ఉద్యాన అధికారి అనంతరెడ్డి, తదితరులు ఉన్నారు.

## హామీలకోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

-కారేపల్లిలో సంక్షేమ పథకాల అభిప్రాయసేకరణ సీ పీ ఐ ( ఎం )

-కొండబోయిన నాగేశ్వరరావు



కారేపల్లి .(లోకల్ గైడ్) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కారేపల్లి మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్బంగా కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీలు , 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం మరిచిందన్నారు . గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వ తప్పిదాలను సాకుగా చూపి వాగ్దానాలను అమలు చేయకుండా తప్పించుకోవాలని చూడడం సరికాదన్నారు . ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సంక్షేమ పథకాల అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు . మహిళలకు నెలకు రూ. 2, 500 / , వ వృద్ధాప్య, వితంతు పెన్షన్ రూ.4వేలు వికలాంగులకు రూ. 6వేలు, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ రూ.లక్ష తో పాటు తులం బంగారం , సబ్సిడీ గ్యాస్ సిలిండర్ రూ.500 , వ్యవసాయ కూలీలకు ఏడాదికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ.12వేలు, రైతులకు రుణమాఫీ తో పాటు పెండింగులో ఉన్న రైతు భరోసా విడుదల చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగులందరికీ ఉద్యోగ, ఉపాధి అ వకాశాల కల్పనకు, విద్యా , వైద్య రంగాన్ని మెరుగుపరచటం ద్వారా ప్రజల అభిమానాన్ని చూరగోనాలని సూచించారు . ప్రభుత్వ కార్యక్రమాల్లో కీలక భూమిక పోషిస్తున్న స్కీమ్ వర్కర్ పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలన్నారు . ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే బడ్జెట్‌లో నిధులు కేటాయించి నిజాయితీకి కట్టుబడాలన్నారు. హామీలు వేగవేతకు ప్రయత్నిస్తే ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కమిటీ మండల నాయకుల ముండ్ల ఏకాంబరం , కొండబోయిన ఉమావతి , తలారి దేవ ప్రకాష్ , అన్నారపు కఅష్ణ , పాసిని నాగేశ్వరరావు , కరకపల్లి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాహిత్య నిత్య చైతన్య వేదిక వంగూరి వాచకానికి ఆరేండ్లు






( లోకల్ గైడ్ షాద్ నగర్) గత ఆరేండ్ల క్రితం కరోనా కలవరం రేపుతున్న సమయంలో 2020 మార్చి 17 వ తేదీన షాద్ నగర్ పట్టణంలోని అయ్యప్పకాలనీ లోని ఒక ఇంటికి విదేశాల నుండి వచ్చిన యువకుడిని కరోనా అనుమానితుడిగా ఆరోగ్య శాఖ గుర్తించింది. ఆ నేపథ్యంలో కరోనా గురించి ప్రజలను చైతన్య పరచడానికి వంగూరి వాచకం పేరిట ఒక చైతన్య వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలోని ఇంటింటికి వెళ్ళి కరోనా గురించి విశదీకరించి చెప్పడం , మైకు ద్వారా ప్రచారం చేయడం జరిగింది. ఇలా ప్రారంభమైన వంగూరి వాచకం ప్రతి నిత్యం ధారావాహికగా కొనసాగిస్తూ నేటికి ఆరేండ్లకు చేరుకున్నది. సామాజిక మాద్యమాలైన ఫేసుబుక్, ఇన్స్టా ,వాట్సాప్,ట్విట్టర్(ఎక్స్),ఇమెయిల్, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సామాజిక,రాజకీయ,ఆర్థిక ,ఆరోగ్యం,పరిశుభ్రతవంటి అంశాలపై వంగూరి వాచకం ద్వారా వ్యాసాలు, కథలు, కవితలు, మినీకవితలు,వ్యాఖ్యానాలు వంటి వివిధ సాహితీ ప్రక్రియల ద్వారా ప్రతీరోజూ అందిస్తూ పలువురి ప్రశంసలు పొందడం జరుగుతున్నది. ఏదైనా ఒకరోజు కాస్త ఆలస్యమవుతే పలువురు ఫోన్ చేసి " వంగూరి వాచకం ఇంకా పోస్ట్ చేయలేదు ఎందుకు? " అంటూ వాకబు చేస్తుంటారు. ఎక్కడయినా కలిస్తే వంగూరి వాచకం గురించి ప్రస్తావించి , తమ అభిప్రాయం వ్యక్తపరిచి రేపటి వంగూరి వాచకంలో ఏమి పెడతారు అని అడుగుతుంటారు.వివిధ ప్రజా సమస్యలపై ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి , సంబంధిత శాఖల మంత్రులు, అధికారులకు ట్విట్టర్, ఈమెయిల్ ద్వారా సూచనలు, పరిష్కారమార్గాలు సూచించడం జరుగుతున్నది.

### పుస్తక రూపంలో వంగూరి వాచకం

సోషల్ మీడియాలో మిత్రుల సూచన మేరకు వంగూరి వాచకం సందేశాత్మక కవితలను పుస్తక రూపంలో ప్రచురించి 27 మే 2023 న నాటి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. మీడియాలో ఇంతకాలం నుండి ఆదరించిన మాదిరిగానే పుస్తకాన్నికి కూడా సహృదయంతో ఆదరిస్తున్నారు. నిరంతరం ధారావాహిక గా కొనసాగుతున్న ఈ వంగూరి వాచకం ఆరేండ్ల కాలానికి చేరుకున్న సందర్భంగా నాయొక్క సామాజిక సాహిత్య చైతన్య కార్యక్రమాలను అనుసరిస్తూ,విస్తృతపరుస్తూ,స్పందిస్తూ,అభినందిస్తూ, సామాజిక స్పృహతో సామాజిక చైతన్యంలో భాగస్వాములవుతున్న సహృదయ సౌజన్యమూర్తులైన చైతన్యాభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# వార్తలాప్ వర్క్ షాప్ తో జర్నలిస్టులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన

### డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్ కీలకం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

### పి ఐ బి అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్



లోకల్ గైడ్/ సంగారెడ్డి:సంగారెడ్డి, జిల్లా కేంద్రంలోప్రస్తుత డిజిటల్ యుగంలో తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. కృత్రిమ మేధస్సు ద్వారా తయారవుతున్న కంటెంట్, తప్పుదారి పట్టించే చిత్రాలు, తప్పుడు సమాచారాన్ని గుర్తించి నిజమైన వార్తలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు.ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "వార్తలాప్ పేరుతో జర్నలిస్టుల కు ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లింగ ఆధారిత హింస, మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జర్నలిజంలో కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సుమారు 130 మంది జర్నలిస్టులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందన్నారు. చిన్న తప్పుదారి పట్టించే సమాచారం కూడా సమాజంలో భయం, ప్రజల నమ్మకంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని పేర్కొన్నారు మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంలాంటిదని పేర్కొన్నారు.ప్రభుత్వ పాలసీలు, పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఆమె అన్నారు.



జర్నలిస్టులు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన వార్తలను అందించాలని సూచించారు.ఈ తరహా వర్క్‌షాప్‌లు జర్నలిస్టులు నూతన పరిజ్ఞానాన్ని తెలుసుకుని తమ వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు.పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల అధికారిక సమాచారాన్ని ప్రజలకు ఖచ్చితంగా చేరవేయడంలో పీఐబీ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు విస్తరిస్తున్న ఈ కాలంలో తప్పుడు వార్తలను గుర్తించి ఖండించడంలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ముఖ్యమైన బాధ్యత నిర్వర్తిస్తున్నదని తెలిపారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ద్వారా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి ఆమె వివరించారు.లింగ సమానత్వం మరియు మహిళల సంక్షేమ పథకాలపై సీనియర్ జర్నలిస్టు సజయ కాకర్ల మాట్లాడుతూ, లింగ సమానత్వం కుటుంబం నుంచే ప్రారంభం కావాలని, పిల్లల్లో సరైన దృక్పథాన్ని తల్లిదండ్రులు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలపై అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని చెప్పారు.జర్నలిజంలో ఏ ఐ వినియోగంపై సత్యప్రియ వివరించారు. నోట్‌బుక్ కేఎల్ఎం, చాట్ జీపీటీ, గూగుల్ పిన్‌పాయింట్, ఎలెవన్ లాబ్స్, జెమినీ ఏ ఐ వంటి పలు ఏ ఐ సాధనాలను ఎలా ఉపయోగించాలో వివరించారు. అయితే ఏ ఐ వేదికలపై వ్యక్తిగత లేదా సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.వర్క్‌షాప్ ముగింపులో జర్నలిస్టులతో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించారు.జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు పి ఐ బి అదనపు డైరెక్టర్ జనరల్ సమాధానాలు ఇచ్చి, వారి సూచనలు మరియు అభిప్రాయాలను సంబంధిత మంత్రిత్వ శాఖలకు చేరవేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రధానమంత్రి పూజా పవర్ సూర్యా మస్తు బిజిలి యోజన పథకం కింద జిల్లాలో ఎక్కువ మంది లబ్ధిదారులు వినియోగించుకోలేనిగా అవగాహన కల్పించాలి.

### జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 17. (లోకల్ గైడ్) "ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన" పథకం కింద జిల్లాలో ఎక్కువ మంది లబ్ధిదారులు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన "ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన" పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆయన మంగళవారం ప్రారంభించారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు వారి ఇంటి రూఫ్ టాప్ పై ఒక కిలో వాట్ సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకొంటే ప్రతినెల 436 రూపాయల ఆదాయాన్ని పొందవచ్చని, 2 కిలో వాట్లయితే 1328/-,3 కిలో వాట్లకు 2330 /- రూపాయల ఆదాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఒక కిలోవాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు 30000/- రూపాయలు ఖర్చవుతుండగా, ప్రభుత్వం 18 వేల రూపాయల సబ్సిడీని ఇస్తుందని, రెండు కిలోవాట్లకు 60 వేల రూపాయలు , 3 కిలో వాట్లకు 78 వేల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా వినియోగదారుని బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రతి గృహ విద్యుత్ వినియోగదారునికి నెలకు 360 యూనిట్ల వరకు విద్యుత్తు వస్తుందని,సోలార్ ప్లాంట్ ద్వారా నెలసరి విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవడమే కాకుండా, విద్యుత్ బిల్లులు, కాలుష్యాన్ని కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులకు అదనపు ఆదాయం వస్తుందని, మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు సరఫరా చేస్తే నెట్ మీటరింగ్ ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అని ఆయన వెల్లడించారు.



గృహ విద్యుత్ కనెక్షన్ ఉన్న వినియోగదారులందరూ ఈ పథకానికి అర్హులని, సోలార్ కు అనుకూలమైన సొంత రూఫ్ టాప్ ఉండాలని, గతంలో సోలార్ సబ్సిడీ పొంది ఉండరాదని తెలిపారు .ఆసక్తి ఉన్నవారు ఓఓఓ.ప్రశీజ.అఅ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.మూడు కిలో వాట్ల వరకు సోలార్ వ్యవస్థకు ఎలాంటి ష్యూరిటీ అవసరం లేని వడ్డీ రుణ సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన వెల్లడించారు. సబ్సిడీ పొందేందుకు లబ్ధిదారులు బ్యాంక్ అకౌంట్ వివరాలు, విద్యుత్తు మీటర్ నంబర్ ను ఇస్తే సరిపోతుందని ఆయన వెల్లడించారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద ఎక్కువ మంది వినియోగదారులు సద్వినియోగం చేసుకునే విధంగా జిల్లాలో అవగాహన కల్పించాలని, ఆసక్తి ఉన్న వారి పేర్లను ఏప్రిల్ 2న నిర్వహించే "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక" గ్రామ సభలో రిజిస్టర్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెడ్ కో జిల్లా మేనేజర్ బి. సంతోష్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖ డి డి సుభాషిణి,ఉద్యాన అధికారి అనంత రెడ్డి,కలెక్టరేట్ ఏ ఓ మోతిలాల్, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు సమర్థవంతంగా అందించాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

లోకల్ గైడ్ సంగారెడ్డి :సంగారెడ్డి, జిల్లా లో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అందు బాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, శెట్కార్ గ్రౌండ్స్ మరియు ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని కలెక్టర్ నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులు మరియు సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఓపీకి వచ్చే రోగుల వివరాలపై ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయానికి అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారా అన్న విషయాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు.ఫార్మసీ గదిలో మందుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి అవసరమైన అన్ని ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆసుపత్రినీ , పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు.అనంతరం నారాయణఖేడ్‌లోని శెట్కార్ గ్రౌండ్స్‌ను సందర్శించి పరిశీలించారు. ఇండోర్ స్టేడియం నిర్మాణనికి మరియు అవసరమైన మరమ్మత్తులకు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. స్టేడియం వినియోగానికి డైలీ రెంట్‌ను నిర్ణయించాలని, స్టేడియం పరిధిలో ఉన్న షాపుల రెంట్ బకాయిలను వసూలు చేయాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డికి ఆదేశించారు.తదనంతరం ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. హాస్టల్‌లో ఉన్న రూఫ్ లీకేజీ, డ్రైనేజీ తదితర మరమ్మత్తులకు అవసరమైన అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఈడబ్ల్యూఐడీసీ ఏఈకి ఆదేశించారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ ఉమా హారతి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం. యుద్ధ ప్రభావం ప్రతి ఒక్కరిపై పడుతుంది.

భారత ప్రధాని మౌనం వీడాలి.

సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . జూన్ 17. (లోకల్ గైడ్).అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం నాడు నల్లగొండలోని స్థానిక క్లాక్ టవర్ సెంటర్లో యుద్ధం వద్దు శాంతి ముద్దు నినాదంతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ అమెరికా తన సామ్రాజ్యవాద కాంక్షతో ఇతర దేశాలతో యుద్ధం చేస్తున్నారని విమర్శించారు. యుద్ధం వల్ల అన్ని దేశాలపై ప్రభావం పడుతుందని చమురు ధరలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలపై భారాలు పడతాయన్నారు. అమెరికా చేస్తున్న యుద్ధం పై భారత ప్రధాని నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం ఏమిటని ప్రశ్నించారు. ఈ మౌనాన్ని వీడాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు వేస్తుందని నూతన చట్టాలు తీసుకువచ్చి ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆరోపించారు. వాటిని తిప్పి కొట్టేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాషం, జిల్లా కమిటీ సభ్యులు మహ్మద్ సలీం, పీ నర్సిరెడ్డి,బొజ్జ చిన్న వెంకన్న, దండెంపల్లి సత్తయ్య, మల్లం మహేష్, కొండ అనురాధ, పెంజర్ల సైదులు,,జిట్ట నగేష్, సరోజ, శంకరయ్య, రాచకొండ వెంకన్న, చలకని మల్లయ్య, చింతపల్లి బయన్న, నన్నూరి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ లో 2 ఏళ్ల నీర కేఫ్ నిర్వహించడానికి టెండర్ల ఆహ్వానం

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): గ్రేటర్ హైదరాబాదులో రెండు సంవత్సరాల పాటు నీర కేఫ్ నిర్వహించడానికి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి బి కేశురాం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా ఈ నీర కేఫ్ నిర్వహించడానికి గీతా కార్మికుల నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ టెండర్ లో పాల్గొనేవారు వెయ్యి రూపాయల టి ఓ డి డి తీయాలన్నారు. అందుకోసం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ లైసెన్సు, కుల ధ్రువీకరణ పత్రం, ఐడి ప్రూఫ్, రూ. రెండు లక్షల ఈ ఎండి, సొసైటీ తీర్మానం చేసిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలన్నారు. ఆసక్తి గలవారు ఈ టెండర్లలో పాల్గొనే వారు ఈనెల 18 నుంచి 28వ తేదీ వరకు పాల్గొనవచ్చునని తెలిపారు. మరింత సమాచారం కోసం ఋఋ.స్త్రఓ.ఋశీఎ వెబ్సైట్లో లేదా స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# అసెంబ్లీలో 'వందేమాతరం' సందర్భంగా ఎంఐఎం ఎమ్మెల్యేల వాకౌట్ వివాదానికి దారితీసిన ఘటన

-జాతీయ గీతాల పట్ల గౌరవంపై చర్చలు..ప్రజలలో ఆగ్రహం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో 'వందేమాతరం' గీతాలాపన సందర్భంగా ఎంఐఎం ఎమ్మెల్యేలు సభ నుండి వాకౌట్ చేయడం వివాదానికి దారితీసింది. ఈ ఘటనపై రాజకీయ వర్గాలు, ప్రజల మధ్య విస్తృత చర్చలు కొనసాగుతున్నాయి. అసెంబ్లీలో అధికార కార్యక్రమంలో భాగంగా 'వందేమాతరం' ఆలపించ బడుతున్న సమయంలో ఎంఐఎం పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు సభను విడిచి వెళ్లడం గమనార్హమైంది. ఈ చర్యపై పలువురు నాయకులు, పౌర సమాజ ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. విమర్శకుల అభిప్రాయం ప్రకారం, ఒక దేశంలో నివసించే ప్రతి పౌరుడు దేశభక్తి గీతాలను గౌరవించడం కనీస బాధ్యత అని పేర్కొంటున్నారు. 'వందేమాతరం' వంటి గీతాలు దేశ ఐక్యతకు ప్రతీకలని, వాటిని వినడం, చదవడం, గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అంటున్నారు. ముఖ్యంగా రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేసి ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు ఇలాంటి సందర్భాలలో గౌరవం చూపకపోవడం సరైంది కాదని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ ఘటనతో అసెంబ్లీలో రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. జాతీయ గీతాల పట్ల గౌరవం, ప్రజాస్వామ్య హక్కులు మధ్య సంతులనం ఎలా ఉండాలి అన్న అంశంపై విస్తృత చర్చలు కొనసాగుతున్నాయి. ఈ విషయంపై అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి అధికారిక స్పందనలు రావాల్సి ఉంది.

# రైతులు తమ పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పని సరిగా వేయించాలి

వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య



లోకల్ గైడ్,వికారాబాద్ : వికారాబాద్ జిల్లా లో రైతులు తమ పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పశు వైద్య, సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమం, ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులోని గేదెలకు గాలి కుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఏరియా ఆసుపత్రి పశు వైద్య సహాయ సంచాలకులు కె.పూర్ణ చందర్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పశు సంపదను పెంచుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. పశువులకు సోకే వ్యాధులను ముందే గుర్తించడం వల్ల పశువుల యజమాన్యులకు నష్టం రాకుండా చూడవచ్చన్నారు. ముఖ్యంగా గాలి కుంటు నివారణ టీకాలు తీయించుకోవాలని తెలిపారు. ఈ టీకాలు చూడి పశువులకు కూడా సురక్షితమన్నారు. ఈ వ్యాధి పశువులకు సోకితే తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారు. 3 నెలలు పై బడిన అన్ని గో జాతి, గేదె జాతి పశువులకు టీకాలు తీయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు వినోద్ కుమార్, రామకృష్ణారెడ్డి, ఎడి డాక్టర్ విజయలక్ష్మి, సిబ్బంది హాజీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపు .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 17.(లోకల్ గైడ్).తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై మార్చి 20 నుండి ఏప్రిల్ 5 వరకు సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో అధ్యయన బృందాలు బయలుదేరి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పర్యటనలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ కార్పొరేట్ల కోసం పనిచేస్తున్నారని ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు లేదా అభివృద్ధి విషయంలో పట్టి పట్టనట్లు వ్యవహరించడం దేశవ్యాప్తంగా ప్రజలని భావోద్వేగాల మధ్యన రగిలిస్తూ మతచిచ్చుకు కారణమవుతున్నాడని వారు అన్నారు. దేశంలో కులము మతోన్మాదం ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చి ఆర్థిక ప్రయోజనాలు కార్పొరేటర్ శక్తులకు దోచిపెడుతున్నారని వారు తెలియజేశారు. దేశవ్యాప్తంగా లేబర్ కోడ్స్ ఉపాధి హామీ విద్యుత్ సవరణ చట్టం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వాటి విషయంలో బడా కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచుపెడుతూ లూటీ జరుపుతున్నారని వారు అన్నారు కార్మికులకు దెబ్బతీసే లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చి 50 కోట్ల మంది కార్మిక వర్గానికి అన్యాయం చేస్తున్నారని వారు అన్నారు అశేష త్యాగాలు చేసి పూర్వీకులు హక్కులు సాధిస్తే నేటిని కార్పొరేటర్లకు అనుకూలంగా వివరించే నూతన చట్టాలు తీసుకొచ్చారని వారు తెలియజేశారు జాతీయ ఉపాధి హామీ చట్టం దేశంలో ఉన్న పేదలకు ఉపయోగపడే విధంగా ఆనాడు యూపీఏ గవర్నమెంట్ లో కమ్యూనిస్టుల సూచన మేరకు ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది నేడు ప్రస్తుతం మోడీ పేదలను మరింత దోపిడీ చేయడానికి ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడానికి నిధులను తగ్గించి ఉపాధిని ఎత్తివేయాలని కుట్రలు జరుగుతున్నాయని వారన్నారు దేశంలో రైతాంగము నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి రైతాంగం మెడమీద కత్తి పెట్టి వాళ్ళను నిట్టనిలువున దోపిడీ చేస్తూ కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి పార్లమెంటులో ఆ చట్టాలను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నాడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఊరడిస్తూ అదిగో వస్తుంది చూడు ఆశలు రేకెత్తించి రైతులను అప్పులపాలు చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వివరిస్తుందని వారు అన్నారు నిజంగా బిజెపికి వ్యతిరేకంగా నిలబడాలంటే కార్మికుల హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నల్ల వ్యవసాయ చట్టాలను లేబర్ కోర్సును వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్రంలో నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు పెట్టిన అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత ప్రకారం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారు కోరారు పెన్షన్స్ మహిళలకు ఇస్తున్న 2500 రూపాయలు వెంటనే ఈ బడ్జెట్లో ప్రతిపాదించాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్రంలో ప్రాథమిక ప్రకారంగా ప్రాజెక్టులు పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తమ బడ్జెట్లో నిధులు కేటాయించి పూర్తి చేయుటకు సన్నద్ధం కావాలని కోరారు నల్గొండ జిల్లాలో డిండి ఎత్తిపోతలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాటాడుతుందని వారు అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల మీద తమ పాలసీని బహిరంగపరచాలని వారు తెలియజేశారు .సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి గారు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండిస్తున్న ధాన్యానికి కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను వారు డిమాండ్ చేశారు పండించిన పంట నంత మద్దతు ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు అన్నారు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి స్థానిక సమస్యలపై ప్రత్యక్ష ఆందోళన చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు జిల్లావ్యాప్తంగా వేసవి వస్తున్నందున మంచినీళ్లు మౌలిక సమస్యలైనా రోడ్లు కరెంటు ఇతర సమస్యల పైన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాలలో పర్యటన చేసి ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలని వారు పిలుపునిచ్చారు .సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఉపాధి హామీ పొందుతున్న నిరుపేదలకు చాలా గ్రామాలలో పెండింగ్ బిల్లులో వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు మార్చి 20 నుండి ఏప్రిల్ 5 వరకు అన్ని గ్రామాలలో సిపిఎం పర్యటనల ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు బృందాలుగా బయలుదేరాలని పిలుపునిచ్చారు ఈ సమస్యలన్నింటిని అధికారుల దృష్టికి తీసుకుపోవడానికి వినతి పత్రాల ద్వారా తెలియజేయాలని వారు పిలుపునిచ్చారు కరెంటు కోతలు పొలాలు ఎండిపోవడం మంచినీళ్ల కటకట ఏర్పడడం ఇతర సమస్యల పైన ఫోకస్ చేసి సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు . మంగళవారంనకిరేకల్ నల్లగొండ మునుగోడు నియోజకవర్గం విస్తృత సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల పాలడుగు నాగార్జున అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నారీ ఐలయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పాలడుగు ప్రభావతి బొంతల చంద్రారెడ్డి గారు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జట్ట నగేష్ ఏ శంకరయ్య సిహెచ్ బయన్న వెంచర్ల సైదులు బొజ్జ చిన్నవింకులు రాచకొండ వెంకన్న కే మల్లేశం కొండా అనురాధ ఎండి సలీం పుచ్చకాయ నర్సిరెడ్డి మల్ల మహేష్ దండంపెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# వందేమాతరాన్ని అవమానించిన ఎమ్మెల్యేలను బర్తరఫ్ చేయాలి

-ఎంఐఎం ప్రజాప్రతినిధుల తీరు గర్హనీయం..

-బిజెపినేత బెజ్జంకి దిలీప్ కుమార్ ఆగ్రహం..



పెద్దపల్లి , మార్చి 17:(లోకల్ గైడ్)తెలంగాణ అసెంబ్లీలో వందేమాతర గీతాలాపన సందర్భంగా ఎంఐఎం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు గర్హనీయమని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత బెజ్జంకి దిలీప్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దిలీప్ మాట్లాడుతూ, వందేమాతర గీతం ఆలపించడానికి ముందే అసెంబ్లీ నుండి ఎంఐఎం ప్రజాప్రతినిధులు బయటికి వెళ్ళిపోవడం జాతీయగీతాన్ని అవమానపరచడమేనని తెలిపారు. అధికారిక కార్యక్రమంలో వందేమాతర గేయాన్ని విధిగా ఆల్పించాల్సిదిగా కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసిన నేపథ్యంలో, వందేమాతర గేయాన్ని ఎంఐఎం ప్రజాప్రతినిధులు అవమానించడం వారి వికృత మనస్థత్వానికి, దేశధిక్కార ధోరణికి పరాకాష్టగా పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంఐఎం గుండా రాజ్యం నడిపిస్తోందని ఆక్షేపించారు. హిందూ దేవాలయాలపై దాడులు వారి పైశాచిక తీరుకు అద్దం పడుతోందన్నారు. రాష్ట్రంలో ఎవరు అధికారంలోకి వచ్చినా తమ బూటు నాకాల్సిందేనంటూ అహంకార దృక్పథాన్ని చూపెట్టిన ఓవైసీ సోదరుల మాటలకు అడుగులో మడుగులు ఒత్తుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో తెలంగాణ ప్రజలు బుద్ధి చెపుతారని, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక ఎంఐఎం గుండాగిరికి చరమగీతం పాడతామని, అసెంబ్లీ స్పీకర్ సాక్షిగా వందేమాతర గీతాన్ని అవమానించిన ఎంఐఎం ప్రజాప్రతినిధుల సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు కాసనగొట్టు విజయ్, భూతగడ్డ రాజకుమార్, మణిదీప్, రాకేష్, కలువల నాగరాజు, గుమ్మడి చందు, రాజకుమార్, భూతగడ్డ శివ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ఉపవాస పర్వదినం సందర్బంగా 21వ డివిజన్‌లో పార్టీ నాయకులు



ఖమ్మం: (లోకల్ గైడ్) ఉస్మాన్ గారి ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు మరియు మున్సిపల్ వర్కర్లకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అలాగే మదర్సా మజిద్ లకి ఇఫ్తార్ కొరకు ఆర్థిక సహాయం కూడా అందిచడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర దీ=ూ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు గారు, కార్పొరేటర్ మక్బుల్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా దుస్తులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆధ్వర్యంలో దీ=ూ ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాల కాలంలో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. ప్రతి పేద ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా అందించడంతో పాటు "షాదీ ముబారక్" పథకం ద్వారా పేద కుటుంబాల బాలికల వివాహాలకు ఆర్థిక సహాయం అందించిందని పేర్కొన్నారు.మసీదుల నిర్మాణం, అభివృద్ధికి నిధులు కేటాయించడం, ఇమామ్‌లు మరియు ముయజ్జిన్‌లకు గౌరవ వేతనాలు పెంచి ఇవ్వడం ద్వారా మైనారిటీల పట్ల ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటు స్పష్టమైందని చెప్పారు. మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందని వివరించారు.అలాగే ఉర్దూ భాష అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, హజ్ యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, స్వయం ఉపాధి కోసం రుణాలు, సబ్సిడీలు అందించడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టి మైనారిటీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడిందని తెలిపారు.అంతేకాకుండా మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారు తమ సొంత ఖర్చులతో ప్రతి మసీదు పరిధిలోని పేద ముస్లిం కుటుంబాలకు సేమియా కిట్లను పంపిణీ చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రస్తుతం కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నగర ప్రచార కార్యదర్శి షకీనా గారు, డా"ఖిజర్, యూత్ నాయకులు వెంకట్, మహిళా విభాగం లక్ష్మి, సల్మా, రహిమా, ఫాతిమా, రెహనా తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహణ.



లోకల్ గైడ్/బంట్వారం: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బంట్వారం మండలంలోని రొంపల్లి గ్రామ పాఠశాలలో మంగళవారం డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బంట్వారం ఎస్ఐ విమల,మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,ముఖ్యంగా డ్రగ్స్ వంటి ప్రమాదకర అలవాట్లకు లొంగిపోకూడదని సూచించారు. డ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్యానికి మాత్రమే కాకుండా భవిష్యత్తుకూ తీవ్రమైన నష్టం కలుగుతుందని ఆమె హెచ్చరించారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు.అనంతరం విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఎస్ఐ విమల స్పోర్ట్స్ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో డ్రగ్స్‌పై అవగాహన పెంపొందించి, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# అంగన్వాడి సేవలపై గ్రామాల్లో చైతన్యం.

- పిల్లల ఆరోగ్య భవిష్యత్తుకు పోషకాహారం, టీకాలు కీలకం.
- గర్భిణులు, కిశోర బాలికలు ఆరోగ్య నియమాల పాటించాలి.
- సిడిపిఓ కాంతారావు.



లోకల్ గైడ్/తాండూర్: ప్రజా పాలనా, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, తింసాన్ పల్లి, నాగులపల్లి,గోపాల్ పూర్, పెద్దేముల్ గ్రామాలలోని మహిళలు, గర్భిణులు, కిశోర బాలికలకు చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ ( సిడిపిఓ) అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని ఆయా గ్రామల అంగన్వాడి సెంటర్లను సందర్శించి గర్భిణీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు ఆరోగ్యం, పౌష్టికాహారం,అంగన్వాడీ సేవల పైనా చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహారం, టీకాలు, మందులు, అంగన్వాడీలో అందించే సేవలపైన అవగాహన కల్గి ఉండాలన్నారు.ముఖ్యంగా పుట్టిన బిడ్డ భవిష్యత్లో అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండాలంటే, బిడ్డ పుట్టినప్పటి నుండే మంచి పోషణ, వ్యాధి నిరోధక టీకాలు కచ్చితంగా అందించాలని తెలిపారు. పిల్లలు ఆరోగ్య భవిష్యత్తుకు టీకాలు కీలకమన్నారు. కాబట్టి అర్హులైన ప్రతీ ఒక్కరూ అంగన్వాడి సేవలను కచ్చితంగా అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, అంగన్వాడి సిబ్బంది,గర్భిణులు,బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.


# పెద్దేముల్ మండలంలో అభివృద్ధి పనులపై సీఈఓ సమీక్ష.

- గ్రామాల్లో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.
- జనగం నుంచి గజీపూర్ వరకు సీఈఓ పర్యటన.
- పనుల పురోగతిపై సుదీర్ కుమార్ ఆరా.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలను జిల్లా కార్యనిర్వాహణ అధికారి సుధీర్ కుమార్ సందర్శించి ,నిర్మాణపు దశలో ఉన్న వివిధ పనులను సమీక్షించారు. దాంట్లో భాగంగా,జనగాం, కందనేల్లి , గాజీపూర్ ,మారేపల్లి,గ్రామ పంచాయతీ భవనము నిర్మాణం పనులు, వివో భవనము నిర్మాణ పనులు,స్కూల్ కాంపౌండ్ వాల్, పల్లె ప్రకృతి వనం, సీసీ రోడ్డు పనులను పరిశీలించారు.ఈ నేపథ్యంలో నిర్మాణు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక నాయకులను,అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు , డిఈపిఆర్ నాగభూషణం, ఎంపీడీవో రతన్ సింగ్, ఏఈ పిఆర్ వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత గ్రామంగా బ్రాహ్మణపల్లి




పెద్దపల్లి. మార్చి, 17:( లోకల్ గైడ్)ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం బ్రాహ్మణపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన బాలల పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి మర్రిపల్లి చందన గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా చందన గారు మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణలో కమిషన్ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని తెలిపారు. బాల కార్మికులు, పాఠశాల విడిచిపెట్టిన పిల్లలు (డ్రాప్‌అవుట్స్), చైల్డ్ ట్రాఫికింగ్ వంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్రాహ్మణపల్లి గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అలాగే, దేశంలోనే బాల్య వివాహ రహిత గ్రామంగా ప్రకటించబడిన తొలి గ్రామంగా బ్రాహ్మణపల్లి గుర్తింపు పొందే అవకాశముందని తెలిపారు. ఈ ఘనత సాధించడానికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీ వేణుగోపాల్ రావు గారు,జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ & సభ్యులు,జిల్లా బాలల పరిరక్షణ అధికారి, సీడీపీఓ (పెద్దపల్లి, మంథని), అదనపు ఐ=ఖూ, ఎంపీడీఓ, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎంఈఓ, హెచ్ఎం మరియు గ్రామ పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు

# ఉగాది రంజాన్ పండుగల నేపథ్యంలో మహబూబ్‌నగర్ వన్‌టౌన్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు




మహబూబ్నగర్ మార్చ్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)ఉగాది మరియు రంజాన్ పండుగల సందర్భంగా శాంతి భద్రతలు భంగం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, సబ్‌ఇన్స్పెక్టర్ సీనయ్య మరియు పోలీస్ సిబ్బంది కలిసి ముఖ్య ప్రాంతాల్లో కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా వన్‌టౌన్ పరిధిలోని క్లాక్ టవర్ చౌరస్తా, మసీదులు, ట్యాంక్ బండ్ ప్రాంతం మరియు ఇతర ముఖ్య కూడళ్ల వద్ద డాగ్ స్క్వాడ్ సహాయంతో అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులపై తనిఖీలు నిర్వహించారు. ప్రజలు పండుగలను ప్రశాంతంగా జరుపుకునే విధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా చర్యలు తీసుకుంటోంది.ఈ సందర్భంగా వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, ఉగాది మరియు రంజాన్ పండుగల నేపథ్యంలో శాంతి భద్రతల దృష్ట్యా ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తుందని తెలిపారు.

## గంధం గూడలో అక్రమ గ్యాస్ రీఫిలింగ్ కేంద్రం పై సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు.

వివిధ రకాల 201 సిలిండర్ ల స్వాధీనం. ముగ్గురు నిందితులపై నార్సింగ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ) : నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంధం గూడలో అక్రమంగా వంట గ్యాస్ ను రీఫిలింగ్ చేస్తున్న అడ్డాపై సివిల్ సప్లై ఇన్ఫోసిమెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో వంటగ్యాస్ రీఫిలింగ్ చేస్తున్న స్థావరంపై దాడులు చేశారు. ఇన్ఫోర్స్మెంట్ డి ఎస్ పి రమేష్ రెడ్డి, నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గంధం గూడ వెంకన్న కుంట లో జుమ్మె రాత్ బజార్ కు చెందిన దీపేష్ సింగ్ నివాసంలో అక్రమంగా వంట గ్యాస్ ను రీఫిలింగ్ చేస్తున్నారన్న సమాచారంతో సివిల్ సప్లై ఇన్ఫోర్స్మెంట్ బృందంతో అక్రమంగా వంట గ్యాస్ ను రీ ఫిలిం చేస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. డిపేష్ సింగ్ తో పాటు లంగర్ హౌస్ కి చెందిన షేక్ ఫక్రుద్దీన్, పురానాపూల్ చెందిన టి నరసింహ లు కలిసి హెచ్పి ఇతర కంపెనీలకు చెందిన వంటగ్యాస్ ను ఈ ఫిలిం చేసే రెండు యంత్రాలతో ఇతర కమర్షియల్ సిలిండర్లకు గ్యాస్ ను రి ఫీలింగ్ చేసి వివిధ ప్రాంతాలకు అక్రమంగా విక్రయిస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఈ దాడుల్లో 62 కమర్షియల్ సిలిండర్లు, 58 హెచ్ పి డొమెస్టిక్ ఖాళీ సిలిండర్లు, 34 హెచ్ పి నిండు సిలిండర్లు, 50 2 కిలోల సిలిండర్లు , రి ఫీలింగ్ చేసే యంత్రాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. స్వాధీనం చేసుకున్న గ్యాస్ సిలిండలను స్థానికంగా ఉన్న బిఎంఆర్ గ్యాస్ ఏజెన్సీకి అప్పగించిన అనంతరం ఈ కేసును నార్సింగ్ పోలీసులకు అప్పగించిన్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ వై రామకృష్ణ, రమణ, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుకట్‌పల్లి లో రూ.ఒక కోటి దోపిడీ కేసు ఛేదించి..నలుగురు అరెస్ట్

-డిసిపి..రితిరాజ్



సైబరాబాద్, ,(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కుకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రూ.1 కోటి దోపిడీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో భాగంగా రూ. 77.78 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. బహదూర్‌పురకు చెందిన మొహమ్మద్ అజీముద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విచారణలో మొహమ్మద్ ఖుస్రొద్దీన్ హవాలా నగదు వ్యవహారంపై అవగాహనతో, మొహమ్మద్ ఓమర్ షరీఫ్, మొహమ్మద్ ఘౌస్ సద్దాం, అబ్దుల్ హమీద్‌తో కలిసి దోపిడీకి పన్నాగం పన్నినట్టు వెలుగులోకి వచ్చింది. మార్చి 17న కుకట్‌పల్లిలో రూ. 1 కోటి నగదు సేకరించిన అనంతరం, తిరుగు ప్రయాణంలో పిలర్ నెంబర్ 836 వద్ద నిందితులు మిరప పొడి చల్లి దాడి చేసి నగదు అపహరించారు. బాధితులు వాహనం నుంచి కిందపడటంతో ఈ ఘటన



చోటుచేసుకుంది. ఘటన స్థలంలో వదిలిన హోండా యాక్టివా ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు, షంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో లక్నోకు పారిపోతున్న ఓమర్ షరీఫ్, హమీద్, సద్దాంను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఖుస్రొద్దీన్‌ను కూడా అరెస్ట్ చేశారు. ఈ కేసులో చోటు, సల్మాన్, ఘౌస్, జీషాన్, జమ్ము పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ ఆపరేషన్‌లో పోలీసులు రూ. 77,78,195 నగదు, హోండా యాక్టివా, ఐదు మొబైల్ ఫోన్లు, లక్నో విమాన టికెట్లు స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ రితిరాజ్ ఆధ్వర్యంలో కుకట్‌పల్లి పోలీసులు, సిసిఎస్ బాలానగర్ బృందం సమన్వయంతో పనిచేసి 24 గంటలలోనే కేసును ఛేదించడం విశేషం.

# కొండను తవ్వి ఎలుకను కూడా పట్టని విచారణ?

అశ్వారావుపేట పిఎసిఎస్ లో 61 లక్షల స్వాహా!

అవినీతికి అండగా నిలుస్తున్న ఉన్నతాధికారులు?

ఏడాది గడిచినా తేలని రికవరీ!

అంధకారంలో రైతుల భవిష్యత్తు!

ఏసీబీ కోర్టును ఆశ్రయించనున్నట్లు సమాచారం!




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : కొండను తవ్వి ఎలుకను కూడా పట్టనట్టుంది అన్న చందంగా తయారైంది అశ్వారావుపేట పీఏసీఎస్ అవినీతి విచారణ తీరు. దాదాపు రూ. 61 లక్షల కుంభకోణం జరిగిందని సాక్షాత్తూ ప్రభుత్వ విచారణలోనే తేలినా, దోషులను శిక్షించడంలో ప్రభుత్వం మరియు సహకార శాఖ ప్రదర్శిస్తున్న జాప్యం అనేక అనుమానాలకు తావిస్తోంది. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించాల్సింది పోయి, లంచాల అండతో మళ్లీ అదే కుర్చీలో కూర్చునేందుకు పావులు కదుపుతుండటం గమనార్హం. సొసైటీ డైరెక్టర్ బత్తిని పార్థసారథి ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన ఈ భారీ కుంభకోణంపై విచారణాధికారి వీరేశం ప్రాథమిక నివేదిక ఇవ్వగా, జిల్లా స్థాయి అధికారి రాజశేఖర్ రెడ్డి లోతైన విచారణ జరిపారు. ధాన్యం కొనుగోళ్లు, సబ్సిడీలు, లోన్ల మంజూరులో ఏకంగా రూ. 61 లక్షల మేర అక్రమాలు జరిగినట్లు ఈ విచారణలో నిర్ధారణ అయ్యింది. నివేదికను ఉన్నతాధికారులకు అందించి ఏడాది గడుస్తున్నా, ఇంతవరకు పైసా రికవరీ కాలేదు సరికదా, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.అవినీతి ఆరోపణలతో సీఈఓ మరియు ఇన్చార్జి సీఈఓలు సస్పెండ్ కావడంతో అశ్వారావుపేట పీఏసీఎస్ ప్రస్తుతం దిక్కు లేని చందంగా మారింది. సాగు సీజన్ వస్తున్నా రైతులకు ఎరువులు ఇచ్చే దిక్కు లేదు. తీసుకున్న రుణాలకు వడ్డీ కడదామన్నా తీసుకునే నాథుడు లేడు. డీసీసీబీ సూపర్వైజర్‌ను ఇన్చార్జిగా నియమించినా, క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అవినీతి సొమ్మును రికవరీ చేయాల్సిన అధికారులు, నిందితులకు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సస్పెన్షన్‌లో ఉన్న అధికారులు మళ్లీ తమ పాత పోస్టులను దక్కించుకునేందుకు రూ.10 నుండి 15 లక్షల వరకు లంచాలు ఆశజూపుతున్నట్లు చర్చ జరుగుతోంది. లక్షలు స్వాహా చేసి కొన్ని లక్షలు లంచంగా ఇచ్చి మళ్లీ విధుల్లోకి చేరడం అనే సంస్కృతికి అధికారులు తెరలేపుతున్నారా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అవినీతి అధికారులను కాపాడటంలో కొందరు ప్రజాప్రతినిధులు కూడా తమ వంతు పాత్ర పోషిస్తుండటం విచారకరం. అశ్వారావుపేట రైతుల ఆక్రందనలు జిల్లా అధికారులకు, ప్రభుత్వానికి వినిపించడం లేదా? విచారణ నివేదికలు కేవలం ఫైళ్లకే పరిమితం అవుతాయా? తక్షణమే రూ.61 లక్షల అవినీతి సొమ్మును రికవరీ చేయాలని, అవినీతికి పాల్పడిన వారిని శాశ్వతంగా విధుల నుండి తొలగించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పూర్తిస్థాయి పారదర్శక యంత్రాంగాన్ని సొసైటీలో పునరుద్ధరించాలని, రైతుల రెక్కల కష్టాన్ని దోచుకున్న సొమ్మును వెలికి తీయడంలో ప్రభుత్వం విఫలమైతే, రాబోయే రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని అశ్వారావుపేట రైతాంగం హెచ్చరిస్తోంది. ఈ విషయమై అధికారులు విచారణను తప్పుదోవ పట్టించే పరిస్థితి ఎదురైతే ఏసీబీ ని ఆశ్రయించేందుకు కూడా వెనకాడబోమని రైతులు హెచ్చరిస్తున్నారు.

## 22 వ వార్డులో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు స్థానిక కౌన్సిలర్ అరుణ మెకానిక్ శ్రీను



వనపర్తి జిల్లా లోకల్ గ్రేడ్ మార్చి 17:వనపర్తి పట్టణంలో మున్సిపాలిటీ 22వ వార్డు స్థానిక కౌన్సిలర్ అరుణ మెకానిక్ శ్రీను ఈద్గా మజీద్ రోడ్ లో కరెంటు స్తంభాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న మైనార్టీ ప్రజలు,స్థానిక వార్డు కౌన్సిలర్ కు సమాచార ఇవ్వగా ఆయన వెంటనే స్పందించి మంగళవారం మున్సిపాలిటీ కమిషనర్ కు సమాచారం ఇచ్చి వివరణ అడగగా మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, ఈద్గా మజీద్ రోడ్డులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయిస్తానని కౌన్సిలర్ కు హామీ ఇచ్చారు. వార్డు కౌన్సిలర్ అడిగిన వెంటనే మున్సిపల్ కమిషనర్ విద్యుత్ అధికారులతో మాట్లాడి వెంటనే ఈద్గా మజీద్ రోడ్డులో విద్యుత్ సమస్యల వల్ల బాధపడుతున్న ప్రజలకు ఇక నుంచి కాలనీలో ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని విద్యుత్ అధికారులతో మాట్లాడారు. విద్యుత్ అధికారులు కూడా వెంటనే స్పందించి కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. వార్డు కౌన్సిలర్ అరుణ మెకానిక్ శ్రీను అడిగిన వెంటనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించిన మున్సిపల్ కమిషనర్ కి, విద్యుత్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించినందుకు 22 వార్డు ప్రజలు మైనార్టీ సోదరులు అందరూ వార్డు కౌన్సిలర్ ని అభినందించారు...

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.. బిజెపి నాయకులు డిమాండ్..

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, డిమాండ్ చేశారు. మంగళవారం బిజెపి పార్టీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని. 4000 పించను, మహిళలకు 2500, తులం బంగారం, తదితర హామీలను ఇచ్చి ఇప్పటివరకు ఒక్కటి కూడా నెరవేర్చకుండా. ప్రజలను నమ్మించి మోసం చేయడం సరికాదన్నారు. ప్రజలను నమ్మించి ఎన్నికల గెలిచి ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూడా నెరవేర్చాలన్నారు లేనిచో పెద్ద మొత్తంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, ఆర్ ఐ. ఎన్నికల హామీలను. నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో షబేఖద్దర్ వేడుకలు

: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చౌదర్పల్లి గోపనపల్లి అజిలాపూర్ కోయిల్ సాగర్ బస్వాపూర్ తదితర గ్రామాల్లోని మసీదులలో సోమవారం రాత్రి ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో షబేఖద్దర్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రంజాన్ మాసంలో పురస్కరించుకుని నవరాత్రుల్లో ఏదైనా ఒక రోజు రాత్రి ముస్లిం సోదరులు షబ్బీ ఖతర్ వేడుకలను నిర్వహించుకోవడం ఆనవాయిదిగా వస్తుంది అందులో భాగంగా సోమవారం రాత్రి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని మసీదులలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో షబేఖదర్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మౌలానా హాజీ హాలీం భక్తి సందేశలను అందించారు. షబే ఖాదర్ రోజు రాత్రి చేయవలసిన ప్రార్థన తదితర అంశాలపై ముస్లిం సోదరులకు అవగాహన కల్పించారు రంజాన్ యొక్క విశిష్టత నియమ నిబంధనలో అంశాలపై క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో పట్టణంలోని ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 25 వరకు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవచ్చు..

:కొత్తగా పాసుబుక్కు వచ్చిన రైతులు ఈనెల 25 వరకు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ. ఫిబ్రవరి 28వ తేదీ వరకు. కొత్తగా పట్టా చేసుకున్న పట్టాదారుడు రైతు రైతు భరోసా కోసం ఆ గ్రామాల రైతు వేదికల దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. దరఖాస్తు కు కావలసిన పత్రాలు. పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాసుబుక్కు., దరఖాస్తు ఫారంతో రైతు వేదికల దగ్గర ఆయా ఏఈఓ లకు అందజేయాలన్నారు. రైతు భరోసా రానివారు రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పదవ తరగతిలో 100% శాతం ఫలితాలు సాధించాలి..

: దేవరకద్ర మండల పరిధిలోని డోకూరు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉన్న పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్ష సంసిద్ధత తరగతులను సద్వినియోగం చేసుకోవాలనీతెలిపారు. అదేవిధంగా వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు .విద్యార్థులు పదవ తరగతి తరువాత ఎంచుకునే గ్రూప్ లు మరియు భవిష్యత్ కాలంలో ఎంచుకునే మార్గాల పై తగు సూచనలు చేయడం జరిగింది .రికార్డులు పరిశీలన చేయడం జరిగింది .ఇతర తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలన చేసి, సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బలరాంపాఠశాల ఉపాధ్యాయలు సునీత,శ్రీపాల్ రెడ్డి,చందన, మాధురి,సుందర్ కుమార్,హుస్సేనయ్య గారు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదాం.. పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు కె.హర్షవర్ధన్

:దేవరకద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం భగత్ సింగ్ ,రాజ్ గురు , సుఖ దేవ్ ల 95వ వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు హర్షవర్ధన్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్వేషపూరిత రాజకీయాలు దేశ ప్రజల ఐక్యతకు ప్రమాదకరంగా మారాయి .లౌకిక వ్యవస్థను విచ్చినం చేసే కుట్రలకు పాల్పడుతున్నారు. మేక్ ఇన్ ఇండియా మేడిన్ ఇండియా అంటూ విదేశీ వస్తువులను దిగుమతి చేసుకుంటున్నది. అమెరికా విధించే ఆంక్షలకు గంగిరెద్దుల తల ఊపుతూ దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెడుతున్నది అని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి దేశంలో ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ భారతాన్ని నిర్మించారు. పాలకుల విధానాలతో నేడు విద్యారంగం పూర్తిగా వ్యాపారమయ్యింది ప్రతి ఏటా 70 లక్షల మంది విద్యార్థులు విద్యకు దూరం కావల్సిన పరిస్థితి నెలకొన్నది. మతం పేరుతో యువతకు మత్తుమందు ఇచ్చి నిద్రపుచ్చుతున్నది అని అన్నారు. భారతదేశం బ్రిటిష్ పాలన విముక్తి పొందిన అనంతరం ప్రజలు దోపిడికి గురికాకుండా సమానత్వ సమాజం ఏర్పాటు చేసుకోవాలని వీరమరణం పొందిన భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవుల, పోరాట స్ఫూర్తితో సమసమాజ స్థాపనకై విద్యార్థులు, యువత క్రియాశీలక ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌశిక్, అనిల్, శివ ,సంతోష , అనూష, అక్షయ, అపర్ణ , సుష్మిత, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో వెల్లివిరిసిన మత సామరస్యం

పవిత్ర రంజాన్ మాసం సోదరభావానికి ప్రతీక డాక్టర్ మట్టా , ఐఎన్టీయూసీ నేత క్రాంతి కుమార్

పవిత్ర రంజాన్ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందు కార్యక్రమాలు సోదర భావానికి, మత సామరస్యానికి నిలుస్తున్నాయని సత్తుపల్లి నాయకులు ఐఎన్టీయూసీ జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా సింగరేణి కొమ్మే పల్లికాలనీలోని మసీదులో స్థానిక నాయకులు షేక్ బాజీ నివాసంలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తీగల క్రాంతికుమార్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇఫ్తార్ విందులు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిభింబిస్తున్నాయని , రంజాన్ పండుగ క్రమశిక్షణకు , దాతృత్వానికి మరియు సోదరభావానికి నిదర్శనమని కొనియాడారు. ఈ పవిత్ర మాసం అందరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని వారు ఆకాంక్షించారు. సింగరేణిలో మత సామరస్యాన్ని కాపాడడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రముఖులు , మత పెద్దలు మరియు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు ఈ విందులో పాల్గొని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా , నరసింహ రావు , నాని , వార్డ్ కౌన్సిలర్ ఉప్పు నాగమణి హనుమంతరావు , ఐఎన్టీయూసీ నాయకులు పోగుల నాగేశ్వరరావు , చెరుకు రాజు , రాంబాబు , రమేష్ , చార్లెస్ , స్థానిక కాంగ్రెస్ నాయకులు కృష్ణా రెడ్డి గారు , బాజీ , ఖలీల్ , పటాన్ , విసుబ్ ఖాన్ , సుభాని , ఖాదర్ బాబా , ఖాజ , దేవళ్ళ శ్రీనివాస్. చల్లా వెంకటేశ్వరరావు.ఇతర ముఖ్య నాయకులు , స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు ఎక్కడ?.. కాంగ్రెస్ పై బీజేపీ తీవ్ర విమర్శలు!

ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. మండల అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ.2,500 ఆర్థిక సాయం, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ పెంపు, చదువుకునే యువతులకు స్కూటీల పంపిణీ, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదని అన్నారు.అలాగే రైతులకు పంటలు పొట్టదశకు చేరుకున్నప్పటికీ రైతు భరోసా అందించలేకపోయిందని ప్రభుత్వంపై ఎద్దేవా చేశారు.వెంటనే ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలు సమిరెడ్డి, నాయకులు దొంగల రాములు, కొయ్యడ కుమార్, దాసారపు నరేందర్, మందాడి జగ్గారెడ్డి, రాసమల్ల శ్రీనివాస్, సుధగోని శ్రీనివాస్, రాజిరెడ్డి వీరార్జున్, బిజిలి సారయ్య, అంతం రాజిరెడ్డి, గౌరవేణి శ్రీనివాస్, పోతునూరి రాజు, వెంగళ ప్రవీణ్, పంజాల అనిల్, బోడ తిరుపతిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గత 50 సంవత్సరాల నుండి కాస్తులో ఉన్న భూమిని అక్రమ కబ్జా.

-ఏమీ తెలియనట్టుగ మౌనం వహిస్తున్న వాంకిడి మండల రెవెన్యూ అధికారి.

-ఇట్టి విషయం భూ బాధితులు న్యాయం వది జావిద్ అలీకి తెలపగా విషయం బట్టబయలైంది.

-తక్షణమే జావీద్ అలీ ఖాన్ న్యాయవది కొమురంభీం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.

/కొమురం భీమ్ (ఆసిఫాబాద్) జిల్లా, వాంకిడి మండలం, నుకేవాడ గ్రామ శివారులో భూమి రికార్డులకు సంబంధించిన ఒక గంభీరమైన సమస్య వెలుగులోకి వచ్చింది. నికోడే యాదవ్ కుటుంబానికి చెందిన సుమారు 5 ఎకరాల భూమిని ఇతరుల పేరున అక్రమంగా పట్టా మార్చినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, 1974-75 సంవత్సరాల నుండి నికోడే యాదవ్ పేరుతో రికార్డులు ఉండగా, 2018వ సంవత్సరంలో అక్రమంగా నికోడే మాధవ్ పేరుతో పట్టా పాస్‌బుక్ మరియు భూమి రికార్డుల్లో మార్పులు చేశారని వారు తెలిపారు. అంతే కాకుండా వాంకిడి మండల తహసిల్దార్ ఉద్దేశ పూర్వకంగా వారి భూమికి సంబంధించిన విరాసత్ (వారసత్వ) ప్రక్రియను నిలిపివేశారని కూడా ఆరోపించారు. ఈ విషయంపై బాధితులు ఇప్పటికే రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (=ఱూ) కి ఫిర్యాదు చేసినప్పటికీ, తగిన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. దీంతో మళ్లీ ఈ రోజు కొమురంభీం జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, అధికారులు పాత భూమి రికార్డులను పరిశీలించి అక్రమ మార్పులను వెంటనే రద్దు చేసి తమ కుటుంబానికి

# బాయ్ ఫ్రెండైనా ఉండాలి..బ్యాగ్రౌండ్ ఐనా ఉండాలి

## సినిమా ఛాన్సులపై పవన్ హీరోయిన్ సంచలన వ్యాఖ్యలు



చలనచిత్ర రంగంలో తారలుగా రాణిం చాలని చాలా మందికి ఉంటుంది. అయితే అది అందరి వల్లా సాధ్యపడేది కాదు టాలెంట్ మాత్రమే ఉంటే చాలదు ఇంకా చాలా చాలా ఉండాలి. అలాంటి వాటిలో ఇటీవల బాగా చర్చనీ యాంశం అవుతున్న విషయం సినీ పరిశ్రమలో అప్పటికే స్థిరపడిన కుటుంబాలు, వారికి సంబంధీకులకే తప్ప బయటివారికి అండా దండా లభించవనేది. అందువల్లే బయటివారికి సినిమా రంగంలో అంత త్వరగా అవకాశాలు రావని, ఏదోలా వచ్చినా సక్సెస్ అయినా కూడా స్థిరపడడం కష్టమేనని బయటి నుంచి ఆ రంగంలోకి వచ్చిన వారి ఆరోపణ. అలా ఆరోపిస్తున్నవారిలో తాజాగా సీనియర్ నటి అమీషా పటేల్ కూడా చేరింది. కహోనా ప్యార్ హై సినిమాలో హృతిక్ రోషన్ తో పాటు తెరంగేట్రం చేసిన ఈ నటి ఆ తర్వాత హిందీలో పలు సినిమాల్లో నటించింది. పవన్ కళ్యాణ్ సరసన బద్రి, నాని, నరసింహుడు, పరమవీర చక్ర..సినిమాలతో తెలుగు ప్రేక్షకులకూ దగ్గరైంది. ఆ తర్వాత అకస్మాత్తుగా సినిమాలకు దూరమైన అమీషా ఐదు సంవత్సరాల విరామం తర్వాత 2023లో సన్నీ డియోల్, ఉత్కర్ష్ శర్మతో కలిసి గదర్ 2 చిత్రంతో తిరిగి తెరపైకి వచ్చింది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ దగ్గర రూ.686 కోట్లు వసూలు చేసి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఆ తర్వాత ఆమె చివరిగా 2024లో విడుదలైన తౌబా తేరా జల్వా చిత్రంలో కనిపించింది. ఈ చిత్రానికి విమర్శకుల నుంచి ప్రతికూల సమీక్షలు వచ్చాయి, కానీ అమీషా నటనకు మాత్రం ప్రశంసలు లభించాయి. ఆ తర్వాత మళ్లీ తన తదుపరి ప్రాజెక్ట్ గురించి అమీషా ఇంతవరకూ ప్రకటించలేదు. ఎన్ని హిట్ సినిమాల్లో చేసినా అమీషాకు రావాల్సినంత స్టార్ డమ్ రాలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను టాప్ హీరోయిన్ కాకపోవడానికి కారణమైన సినిమా పరిశ్రమ పరిస్థితులపై నిర్మొహమాటంగా తన అభిప్రాయాల్ని వ్యక్త పరచింది. తన మనస్తత్వం కారణంగా సినీ పరిశ్రమ లోపలి వ్యక్తులు తనను ఇష్టపడరని అమీషా చెప్పింది, సినీరంగంలో రాణించాలంటే ఏదో ఒక శిబిరానికి చెందిన వారై ఉండాలంది. ‘ నేను శిబిరాలకు చెందినదానిని కాదు, వారితో పంచుకోవడానికి నాకు దురలవాట్లు లేవు. మందు తాగను, సిగిరెట్ త్రాగను లేదా పని కావాలని మస్కా-లగావో (కాకాపట్టడం లాంటివి) చేయను నా అర్హత ప్రకారం నాకు ఏది దొరికితే అది నాకు లభిస్తుంది. ఆ కారణంగా వారు నన్ను ఇష్టపడరు. అయినా సరే నేను లొంగిపోను.’ అంటూ తేల్చి చెప్పేసింది. తనకు తొలి చిత్రం అవకాశం కూడా అతి కష్టమ్మీద వచ్చిందని అంది. ‘కహో నా... ప్యార్ హై’ సినిమా కోసం తాను మొదటి ఎంపిక కాదని, తొలుత కరీనా కపూర్ ను ఎంచుకున్నారని తెలిపింది. అయితే నిర్మాత రాకేష్ రోషన్ కు కరీనా కపూర్‌తో విభేదాలు వచ్చాక ఆమె ప్రవర్తన పట్ల అసంతృప్తి వచ్చిన కారణంగా ఆమెను ఆ సినిమా నుంచి తొలగించిన తర్వాత మాత్రమే తనకు ఆ అవకాశం వచ్చిందని ఆమె గుర్తుచేసుకుంది. పరిశ్రమ లో సన్నిహితుడో, భాగస్వామి లేనప్పుడు ఒంటరిగా అందులో ఇమడడం చాలా కష్టం అంటోందామె. ‘సినిమా పరిశ్రమకు చెందిన ఓ బాయ్‌ఫ్రెండ్ లేదా ఒక భర్త లేనప్పుడు ఆ అమ్మాయి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. మీరు పవర్ ఫుల్ కపుల్‌గా లో ‘సగం’ కానప్పుడు రాణింపు చాలా కష్టం. ఎందుకంటే మీకు మద్దతు ఇచ్చే వ్యక్తులు ఉండరు. మిమ్మల్ని సమర్థించడానికి ఎటువంటి కారణం లేదు కదా ఆఫ్టాల్.. మీరు బయటి వ్యక్తి.” అంటూ ఆమె వ్యాఖ్యానించింది.

# ‘ఏఐ’ ముద్ర..పడాల్సిందే



పాదించిన పార్లమెంటరీ కమిటీ డీప్‌ఫేక్ వీడియోలు, చిత్రాలు ప్రపంచాన్ని కలవర పెడుతున్న అతిపెద్ద సమస్య. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఉపయోగించి రూపొందించే ఈ కంటెంట్ విషయంలో మన దేశం కఠిన నియమాలు తీసుకొచ్చే దిశగా అడుగులు వేస్తోంది. నకిలీ సమాచార వ్యాప్తిని అరికట్టే లక్ష్యంతో పార్లమెంటరీ కమిటీ కొత్త నిబంధనలను ప్రతిపాదించింది. వీడియోలను రూపొందించే కంటెంట్ క్రియేటర్లకు లైసెన్స్ తోపాటు.. వీడియోలు, చిత్రాలను ఏఐతో రూపొందించినట్టు వెల్లడించే లేబులింగ్ వంటి అంశాలు వీటిలో ఉన్నాయి. కమ్యూనికేషన్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి.. లోక్‌సభ సభ్యుడు నిషికాంత్ దూబే నేతృత్వంలో ఏర్పాటుచేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవలే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఒక ముసాయిదా నివేదికను సమర్పించింది. నకిలీ వార్తలను వ్యాప్తి చేయడానికి ఏఐని ఉపయోగించే వ్యక్తులు లేదా కంపెనీలను గుర్తించి, విచారించడానికి కఠినమైన సాంకేతిక, చట్టపరమైన నియ మాలను అమలు చేయాలని కమిటీ తన నివేదికలో వెల్లడించింది. ఈ ప్రతిపాదనలు కార్యరూపంలోకి వస్తే.. భారత్‌లో కంటెంట్ క్రియేటర్స్ ఏఐని ఉపయోగించే విధా నం పెద్ద ఎత్తున మారుతుందని, అలాగే పారదర్శకత, జవాబుదారీతనం ఉంటుందన్నది నిపుణుల మాట. ఏఐతో రూపొందిన తప్పుడు సమాచారం విషయంలో శిక్షా నిబంధనలను సవరించాలని, జరిమానాలను పెంచాలని కమిటీ తన నివేదికలో కోరింది. ‘ఏఐతో అభివృద్ధి చేసినట్టు తెలిపే సమాచారంతో వీడియోలు, చిత్రాలు, ఇతర అంశాలను ప్రజలు సులభంగా గుర్తించగలుగుతారు. అంతేకాకుండా నకిలీ వార్తలను వ్యాప్తి చేసిన బాధ్యులను సులభంగా పట్టుకోవచ్చు’ అని కమిటీ తెలిపింది.

### మీడియాకు విన్నపం

నకిలీ వార్తలను కట్టడి చేసేందుకు బలమైన అంతర్గత రక్షణ చర్యలను చేపట్టాలని మీడియా సంస్థలను కూడా పార్లమెంటరీ కమిటీ కోరింది. సమాచారం నిజమేనా కాదా అన్నది తెలుసుకునే కఠిన తనిఖీ వ్యవస్థ, వార్తా ప్రసారంలో నాణ్యత, కచ్చితత్వం ప్రమాణాలను కాపాడే అంబుడ్స్‌మన్ ను నియమించాలని సూచించింది. మోసపూరిత కంటెంట్ సులభంగా వైరల్ అయ్యే యుగంలో ప్రజల విశ్వాసాన్ని కొనసాగించడానికి ఇలాంటి చర్యలు చాలా అవసరమని అభిప్రాయపడింది. డీప్‌ఫేక్ సంబంధిత సవాళ్లను ఎదుర్కోవడానికి ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. నకిలీ ప్రసంగాలను అడ్డుకోగలిగే డీప్‌ఫేక్ వీడియోలు, చిత్రాలను గుర్తించగల సాధనాలను అభివృద్ధి చేయడానికి రెండు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది.

### నమ్మదగినవిగా మారతాయి

కంటెంట్ అభివృద్ధి విషయానికొస్తే ప్రతిపాదిత నిబంధనలు.. క్రియేటర్లను అడ్డుకునే ప్రయత్నం ఎంత మాత్రమూ కాదనీ, వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నది నిపుణుల మాట. క్రియేటర్లు చేయాల్సిందల్లా తమ వీడియోలు, చిత్రాలను ఏఐతో రూపొందించినట్టు వీక్షకులకు కనిపించేలా వెల్లడించాలి. ఏఐతో రూపొందిన కంటెంట్‌తో నకిలీ వార్తలను వ్యాప్తి చేసే, పెట్టుబడి పెట్టే సృష్టికర్తలు, కంపెనీలను అడ్డుకోవడమే ఈ నిబంధనల లక్ష్యం. ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందితే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు అందరికీ మరింత పారదర్శకంగా, నమ్మదగినవిగా మారతాయి.

### 10 కోట్లకు పైగా చానళ్లు

భారత్‌లో 10 కోట్లకు పైచిలుకు యూట్యూబ్ చానళ్లు ఉన్నట్టు సమాచారం. అయితే ఇందులో 7 లక్షల మంది క్రియేటర్లు మాత్రమే ఆదాయార్జన చేస్తున్నారు. యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్.. ఈ సామాజిక మాధ్యమాలను వేదికలుగా చేసుకుని కోట్లాది మంది కంటెంట్ క్రియేటర్లు ఉన్నారు. రోజూ కోట్లాది వీడియోలు, చిత్రాలు పోస్ట్ చేస్తుంటారు. ఇంతటి విశాలమైన సామాజిక మాధ్యమాల ప్రపంచంలో తప్పుడు సమాచారం కట్టడి ఆషామాషీ వ్యవహారం కాదు. కానీ పార్లమెంటరీ కమిటీ నిబంధనలు కఠినంగా అమలైతే కొంతైనా మార్పు రావడం ఖాయం అన్నది నిపుణుల మాట. భారత్‌లో కట్టడి చేస్తాం సరే.. అంతర్జాతీయంగా వచ్చి పడే కంటెంట్‌ను ఎలా నియంత్రిస్తారన్నది ముందున్న సవాల్. సాధారణంగా సినిమా ప్రారంభంలో ‘చిత్ర నిర్మాణంలో జంతువులకు, పక్షులకు ఎలాంటి హానీ చేయలేదని, గ్రాఫిక్స్ ఉపయోగించాం’ అని ఓ ప్రకటన ఇస్తారు. అదే తరహాలో ఇప్పుడు.. కంటెంట్ ఏఐతో సృష్టించినట్టు వెల్లడించాల్సి ఉంటుంది. ఏఐతో కంటెంట్ సృష్టించినట్టుగా వెల్లడించాలన్న తప్పనిసరి నిబంధన చైనాలో ఉంది. యూరోపియన్ యూనియన్ గతేడాది ఏఐ యాక్ట్‌ను అందుబాటులోకి తెచ్చి దశలవారీగా అమలు చేస్తోంది.



## ట్రెడిషనల్ లుక్ లో హీట్ పెంచుతున్న పాయల్.. నడుము వయ్యారాలతో!

సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ వాడకం పెరిగిపోయిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా తమ ఉనికిని చాటుకోవడానికి నిత్యం శ్రమిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే జూనియర్లను మొదలుకొని సీనియర్ స్టార్ హీరోయిన్ల వరకు ప్రతి ఒక్కరు తమ అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఇలా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకొని అటు దర్శక నిర్మాతల దృష్టిలో పడుతున్నారని చెప్పవచ్చు.. ఈ క్రమంలోనే అవకాశాల కోసం మరో హీరోయిన్ ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే తన అందాలతో హీట్ పెంచుతోంది. ఆమె ఎవరో కాదు పాయల్ రాజ్ పుత్.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే ఈమె.. గత రెండు మూడు రోజులుగా ట్రెడిషనల్ లుక్కులో దర్శనమిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా ధరించి.. దానికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ స్లీవ్ లెస్ డీప్ వీ నెక్ బ్లౌజ్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా బ్లౌజ్ లెహంగా మధ్య నడుమును హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ట్రెడిషనల్ లుక్ అంటూనే హాట్ లుక్ లో అందాలను ఆరబోస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు మరింత వైరల్ గా మారు తున్నాయి. పాయల్ రాజ్ పుత్ విషయానికి వస్తే.. 1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంప తులకు జన్మించారు. ఈమె తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవలే పాయల్ తన తండ్రిని కోల్పోయారు. ప్రస్తుతం తల్లితో కలిసి ఉంటున్నారు. చిన్ననాటి నుండే నటనపై మక్కువ ఉండడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సినీ రంగంలోకి అడుగు పెట్టింది. అలా పాయల్ హిందీ టెలివిజన్ సీరియల్ తో పాటు పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.. 2018లో తెలుగు సినిమా ఆర్ఎక్స్ 100 ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో కార్తికేయ హీరోగా వచ్చిన ఈ సినిమాలో పాయల్ ఒకవైపు హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు విలన్ గా చేసి తన నటనతో అబ్బురపరిచింది. ఆర్ఎక్స్ 100 సినిమాతో భారీ క్రేజ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఒకవైపు పంజాబీ, హిందీ చిత్రాలలో నటిస్తూనే మరొకవైపు తెలుగులో ఎన్టీఆర్:కథానాయకుడు, సీత, ఆర్డీఎక్స్ లవ్, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, జిన్నా, మాయ పేటిక వంటి చిత్రాలలో నటించింది. ఇక చివరిగా మంగళవారం సినిమాలో నటించి ఒక్కసారిగా భయపెట్టేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తమిళ్ లో కూడా సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.



## బ్లాక్ డ్రెస్‌లో మీనాక్షి చౌదరి

### అందాల మాయ

గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు. కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని ‘ఇచట వాహనములు నిలుపరాదు’ అనే చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత ‘ఖిలాడి’, ‘హిట్ 2’, ‘గుంటూరు కారం’ వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు అమ్మడికి మంచి విజయాన్ని ఇచ్చాయి. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్ పరంగా కూడా మెప్పించే రోల్స్ కోసం ప్రయత్నిస్తున్న ఆమెకు ఇది కచ్చితంగా ప్లస్ అవుతుంది. ఈ తరహా ఫోటోషూట్లు ఆమెకు యూత్‌లో క్రేజ్ పెంచడమే కాకుండా, దర్శకుల దృష్టిని కూడా ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.





# ‘స్పైడర్’ ఫెయిల్..

## ఎప్పుడూ లేనంత బాధ అనుభవించా



ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీగా ఉన్న రకుల్ ప్రీత్‌సింగ్ ఒకప్పుడు మన టాలీవుడ్ స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. మన హీరోల్లో ఉండే ప్రత్యేకతలను వెల్లడించారు. తనకు గుర్తింపు రావడానికి తెలుగు సినిమానే కారణమన్నారు. అలాగే తన కెరీర్‌లో ‘స్పైడర్’ ఊహించని అనుభవాన్ని ఇచ్చిందన్నారు. “నేను టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించాను. వరుసగా 8,9 హిట్స్ వచ్చాయి. కానీ, ‘స్పైడర్’ ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. అంచనాలు తారుమారైనప్పుడు ఎంత బాధ ఉంటుందో ఆ సినిమాతో అనుభవించాను. దాన్ని ఒక పాఠంగా భావించాను” అని రకుల్ తెలిపారు. అప్పటి నుంచి స్క్రిప్ట్ ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మన హీరోల గురించి రకుల్ ఏమన్నారంటే..

“ఎన్టీఆర్: సహజ నటుడు. మంచి డ్యాన్సర్. ఆయనకు రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎంత కష్టమైన స్టెప్ అయినా క్షణాల్లో నేర్చుకుంటారు. అల్లు అర్జున్: బన్నీ ఎప్పుడూ తెలుగు ఇండస్ట్రీని ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలని ఆలోచిస్తూ ఉంటారు. టీమ్ వర్క్‌ను ప్రోత్సహిస్తారు. అది చాలా గొప్ప లక్షణం.

రామ్ చరణ్: ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం. సెట్‌లో సరదాగా ఉంటారు. పెద్ద స్టార్ అయినప్పటికీ అందరితో సరదాగా ఉంటారు. మహేశ్ బాబు: మహేశ్ కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తారు. పిల్లలతో ఆయన వ్యవహరించే తీరే ఆయనేంటనేది చెబుతుంది. మనసున్న మనిషి. ఫ్యామిలీని, కెరీర్‌ను రెండింటినీ చక్కగా బ్యాలెన్స్ చేస్తారు” అని రకుల్ పంచుకుంది. ఈ హీరోలందరితో రకుల్ నటించిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్‌తో కలిసి ‘నాన్నకు ప్రేమతో’లో కనిపించారు. అల్లు అర్జున్ సరసన ‘సరైనోడు’తో మెప్పించారు. రామ్ చరణ్ సరసన ‘ధృవ’, మహేశ్ బాబుతో ‘స్పైడర్’లో నటించారు.

## మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తా.

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్17. (లోకల్ గైడ్).మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్ అన్నారు. మంగళవారం జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలను సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ పథకాలను టీకాలను సకాలంలో మారుమూల గ్రామాల్లో ఉన్న పశువులకు వేయాలని అన్నారు. ప్రస్తుతం ఉచిత గాలి కుంట వ్యాధి నిరోధక టీకాలను అన్ని మండలాల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు క్యారమ్స్, చెస్, మ్యూజికల్ చైర్ క్రీడలు నిర్వహించారు. అనంతరం మహిళా ఉద్యోగులను ఆత్మీయంగా సత్కరించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి అజీముద్దీన్, కార్యదర్శి జానీ పాషా, అసోసియేట్ ప్రెసిడెంట్ సుజాత ట్రెజరర్ నాగరాజు సభ్యులు అనిత లక్ష్మణరావు సైదులు నాయక్ జీవన్ ఎల్లేష్ నవీన్ అనిత లక్ష్మణరావు నిర్మల శ్రావ్య జ్యోతి లత రాధిక శివ నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు



## ఐద్వా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ .

ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 17.( లోకల్ గైడ్)నల్లగొండ పట్టణంలోని మిర్యాగ్ కాలనీలో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం త్యాగము సేవాభావము ఆత్మశుద్ధి సోదర భావానికి ప్రతి క అనిఆమె అన్నారు. ఉపవాసం దీక్షలు పాటిస్తూ మనసును శాంతి సమాజానికి ఐక్యత కలుగుతాయని అన్నారు .అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం మన సంస్కృతి ప్రత్యేకతను ఆమె తెలిపారు భిన్న మతాలు భిన్న సాంప్రదాయాలు ఉన్నప్పటికీ మనమందరం ఒకటే అన్న భావనతో సామరస్యంగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనురాధ విజయలక్ష్మి గౌసియా రజియా సుల్తానా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూముల్లో అక్రమ వ్యాపారాలు చేస్తే పట్టాల రద్దు

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూముల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు.తానూర్ మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులు తమకు కేటాయించిన ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో సాగు చేయకుండా వాటిని ఇతర వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా కొందరు మొరం వ్యాపారం సాగిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు.ఈ నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులను గుర్తించి, వారి పేరిట ఉన్న పట్టాలను తక్షణమే రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అసైన్డ్ భూములను అర్హులైన పేదలు సాగు నిమిత్తం మాత్రమే వినియోగించుకోవాలని, వాటిని ఇతరులకు విక్రయించడం లేదా వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.ఇలాంటి అక్రమాలపై అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగిస్తారని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే వారి పట్టాలను రద్దు చేసి భూములను ప్రభుత్వానికి తిరిగి స్వాధీనం చేసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

తఖమ్మం :లోకల్ గైడ్ :స్థానిక ఖమ్మం నగరంలో సెయింట్ మేరీస్ వృద్ధుల ఆశ్రమంలో నివసిస్తున్న నిరుపేద అనాధ వృద్ధురాలైన మంగా కృష్ణకుమారి కి "వాసన్ ఐ కేర్ హాస్పిటల్" లో నిపుణులైన వైద్యులచే ఉచితంగా అన్ని రకాల పరీక్షలు మరియు సొంత ఖర్చులతో "కంటి ఆపరేషన్" చేయించి, ఉచితంగా కళ్ళజోళ్ళు, మందులు మరియు ఐ డ్రాప్స్ అందజేసి, మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్. ఇటీవలే పల్లా కిరణ్ నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో ఈ వృద్ధురాలు వైద్య పరీక్షలు చేసుకొనగా వెంటనే డాక్టర్లు కంటి ఆపరేషన్ చేయించుకోవాలని సూచించగా నా అంటూ ఎవరూ లేని అభాగ్యురాలు పల్లా కిరణ్ ను సంప్రదించగా మానవతా దృక్పథంతో స్పందించి, ఆపరేషన్ చేయించిన పల్లా కిరణ్. గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు పల్లా కిరణ్. ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాధ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్న పల్లా కిరణ్



## కల్పన టీఎంఎస్ఎస్ స్టేట్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



కుత్బుల్లాపూర్ మార్చి 17 (లోకల్ గైడ్ ప్రతినిధి)స్టేట్ హైదరాబాదు టీఎంఎస్ఎస్ మల్ల అధ్యక్షురాలు కల్పన జన్మదిన వేడుకలు ఈరోజు ఘనంగా నిర్వహించారు ప్రముఖులు అభిమానులు బంధుమిత్రులు స్నేహితులు టీఎంఎంఎస్ సభ్యులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కల్పన మాట్లాడుతూ జన్మదిన వేడుకలు ఒక వ్యక్తి జీవితంలో పుట్టిన రోజును గుర్తుచేసుకుంటూ, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆనందంగా జరుపుకునే సంబరం. ఈ రోజున కేక్ కటింగ్, బహుమతులు, శుభాకాంక్షలు తెలియజేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని , ప్రత్యేక పూజలు చేసి విందు ఇందు ఏర్పాటు చేసి ఆనందం పంచుకున్నారు పాల్గొన్న వక్తలు బంధువులు బంధుమిత్రులు ఆమెను నూరేళ్లు హాయిగా నవ్వుతూ జీవించాలని మనసారా కోరుకుంటూ.. మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కల్పనసాంప్రదాయకంగా, పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు, ఆలయాలను సందర్శించి పురోహితుల ఆశీర్వాదాలు ఆశీస్సులు అందుకున్నారు. గడ్డం యాదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

## విజయలక్ష్మి హాస్పిటల్ తనిఖీ షోకాస్ నోటీసులు జారీ జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్





తొర్రూర్(లోకల్ గైడ్ )మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని విజయ లక్ష్మి హాస్పిటల్‌ను (డాక్టర్ పి కిరణ్ కుమార్) జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల ఆసుపత్రిసంబంధితవైద్యుడిపైవచ్చినఆరోపణలనేపథ్యంలో విచారణ నిమిత్తంఈతనిఖీచేపట్టారు.అయితే, తనిఖీకి వెళ్లిన సమయంలో ఆసుపత్రి మూసివేసి ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా అక్కడ సంబంధిత సిబ్బందికి షోకాజ్ నోటీసులు అందించినట్లుజిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారితెలిపారు.ఆయనమాట్లాడుతూ, ఆసుపత్రుల నిర్వహణలో నిర్లక్ష్యం, నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం అస్సలు సహించబడదని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఆసుపత్రి యాజమాన్యం మరియు సిబ్బందిపై ఉందని తెలిపారు.ఈ సంఘటనపై పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేసి, తదుపరి చర్యలు తీసుకోబడతాయని ఒక ప్రకటనలో తెలిపారు.

## పులిగుండాల ప్రాజెక్టు నీటి విడుదలకు మంత్రి తుమ్మల ఆదేశం



ఖమ్మం: లోకల్ గైడ్:పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదనతక్షణ స్పందనతో రంగంలోకి దిగిన మంత్రిరెవెన్యూఫారెస్ట్ మరియు ఇరిగేషన్ శాఖల సమన్వయంతో అడ్డంకుల నివారణకు ఆదేశాలుయుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసిన మంత్రిపెనుబల్లి మండలం లోని పులిగుండాల ప్రాజెక్టు పరిధిలోని బ్రహ్మలకుంట గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయన్న రైతుల ఆవేదనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే స్పందించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన మంత్రి, ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలలో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి సుమారు 1000 ఎకరాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ మేరకు మంత్రి తుమ్మల ప్రాజెక్టు పరిస్థితులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నీటి విడుదలలో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను గుర్తించి, రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖల సమన్వయంతో వాటిని అత్యవసరంగా పరిష్కరించాలని స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీ.ఎఫ్.ఓ సిద్ధార్థతో మంత్రి నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే పరిష్కరించాలని సూచించారు. సాగునీటి విడుదలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని, రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే నీటిపారుదల శాఖ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తూ, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి నీటి విడుదలను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పరిస్థితి అత్యవసరంగా ఉన్నందున ఫీల్డ్ స్థాయిలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల పంటలను ఎండిపోకుండా కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రతి రైతుకు సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పులిగుండాల ప్రాజెక్టు నుంచి నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని వేలాది ఎకరాలకు ప్రాణాధారం లభించనుందని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల నేపథ్యంలో అధికారులు వేగంగా స్పందించి నీటి విడుదల ప్రక్రియను ప్రారంభిస్తారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కుల పంపిణీ




నారాయణపేట మార్చి 17(లోకల్ గైడ్ )నారాయణపేట మండలం జాజాపూర్ రైతు వేదికలో మంగళవారం కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ కు సంబంధించిన 148 చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివా రెడ్డి లబ్ధిదారులకు అందజేశా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం పేద ప్రజలకు ఎంతో అండగా ఉందన్నారు.ఈ పథకం ద్వారా పేదలు తమ ఆడబిడ్డల పెళ్లిళ్లు ఆనందంగా జరుపు కుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య సహ కార సంఘం జిల్లా అధ్యక్షు డు కాంత్ కుమార్,ఎమ్మెల్యే సహాయకుడు చిట్టెం మాధ వరెడ్డి,డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణ,ఆర్ ఐ గోపాల్ రావు,జాజాపూర్ సర్పంచ్ కే.సంగీత లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వార్డ్ మెంబర్లకు రెండో విడత శిక్షణ విజయవంతం గ్రామాభివృద్ధి, పరిపాలనపై సమగ్ర అవగాహన



మిడ్జిల్, మార్చి 17:(లోకల్ గైడ్ ):మహబూనగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు నిర్వహించిన రెండో విడత శిక్షణ తరగతులు సోమవారం విజయవంతంగా ముగిశాయి.ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి, పరిపాలన విధానాలు, ప్రజాసేవలో సభ్యుల బాధ్యతలు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అధికారులు పాల్గొని వార్డు మెంబర్లకు కార్యాచరణలో పాటించాల్సిన మార్గదర్శకాలను వివరించారు.శిక్షణ ద్వారా సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అవగాహన పొందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వార్డు మెంబర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపియో రాజశేఖర్ రెడ్డి శిక్షణ పొందిన సభ్యులకు సర్టిఫికేట్లు అందజేశారు. చివరి రోజు శిక్షణను పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ నిర్వహించారు.



## గుండాల మండలంలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు సేవల నాణ్యతపై కఠిన సమీక్ష

ఏకలవ్య పాఠశాలలో లోపాలపై ఆగ్రహం రెండు రోజుల్లో సరిచేయకపోతే గుర్తింపు రద్దు హెచ్చరిక

ఆరోగ్యం, విద్య, పశుసంవర్ధక రంగాలపై ప్రత్యేక దృష్టి నాణ్యమైన సేవలందించాలని అధికారులకు ఆదేశాలు



కొత్తగూడెం : లోకల్ గైడ్ :గుండాల మండలంలో ప్రభుత్వ సేవల నాణ్యతను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, పశుసంవర్ధక మరియు పరిపాలన రంగాలకు చెందిన పలు సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సమయానికి నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ముత్తాపురం గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ తరగతి గదులు, ఆర్‌ఓ ప్లాంట్, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, కంప్యూటర్ ల్యాబ్ వంటి సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, పాలు సరఫరా, పరీక్షల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. పరిశీలనలో పరిశుభ్రత లోపాలు, సిబ్బంది కొరత, కిచెన్లో అస్వచ్ఛత, కంప్యూటర్ ల్యాబ్ నిర్లక్ష్యం, మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడం వంటి సమస్యలను గుర్తించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.అవుట్సోర్సింగ్ ఏజెన్సీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రెండు రోజుల్లో అన్ని లోపాలను సరిచేయాలని, లేనిపక్షంలో గుర్తింపును రద్దు చేసి బ్లాక్లిస్టో చేర్చుతామని కఠినంగా హెచ్చరించారు. విద్యార్థులకు ప్రతి భోజనం తాజాగానే వండి నాణ్యతతో అందించాలని సూచించారు. తదనంతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, మందుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. మందుల పంపిణీ గదిలో సిబ్బంది లేకపోవడంపై ప్రశ్నించి, మందుల నిల్వ గదికి ఎయిర్ కండిషనింగ్ సదుపాయం కల్పించడం, ఫార్మసిస్టు నియమించాలని ఆదేశించారు. డెంగ్యూ పరీక్ష కిట్లు, వేసవి కాలానికి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి, పనిచేయని ఆర్‌ఓ ప్లాంట్ను త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కిచెన్లో ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ మినరల్ వాటర్ వినియోగించాలని చెప్పారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల శుభాకాంక్షలు తెలిపారు. ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి పశువులకు సమయానికి వైద్య సేవలు అందించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో పశుపాలకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, టీకాలు, మందులు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ ఖాసీమ్, మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంపీడీవో బాలరాజు, పాఠశాలలు మరియు వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## సంతపూర్ అంజయ్య మృతి బాధాకరం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్)కేశంపేట్ మండలంలోని సంతపూర్ మాజీ సర్పంచ్,ప్రస్తుత ఉప సర్పంచ్ అంజయ్య మృతి బాధాకరం అని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు అన్నారు.నిన్న అనంతపూర్ జిల్లా పెనుగొండ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంజయ్య భౌతికాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...ప్రజల మనిషిగా పేరు పొంది రెండుసార్లు సర్పంచ్ గా, ప్రస్తుతం ఉప సర్పంచ్ గా సేవలు అందిస్తున్న అంజయ్య మృతి బాధాకరం,పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంజయ్య ఆకాల మరణం దురదృష్టకరం

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్)నిన్నటి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కేశంపేట మండలం సంతాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బిజారం అంజయ్య పార్థివదేహం వద్దకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేరుకొని పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, అంజయ్య గారి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. గ్రామ ప్రజల కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సిసి రోడ్ల శంకుస్థాపన చేసిన సర్పంచ్ రామనోళ్ళ బాలస్వామి.



జడ్చర్ల మార్చ్ 17 లోకల్ గైడ్.:జడ్చర్ల మండల పరిధిలోని లింగంపేట్ గ్రామంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ నిధులతో లింగంపేట గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన లింగంపేట గ్రామ సర్పంచ్ రామనోళ్ళ బాలస్వామి. భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు యాట రామకృష్ణ ఆధ్వర్యంలో శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాలస్వామి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు గ్రామాల అభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోపి నాయక్, వార్డు నెంబర్, ఫీల్డ్ అసిస్టెంట్, మరియు మాజీ సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499